జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 03 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 56 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:57 AM , సూర్యాస్తమయం : 06:35 PM. దిన ఆనందాది యోగము : పద్మ యోగము , ఫలితము: ఐశ్వర్య ప్రాప్తి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సోనియా, రాహుల్‌లకు ఢిల్లీ కోర్టు నోటీసులు

### నేషనల్ హెరాల్డ్ కేసులో జారీ

న్యూఢిల్లీ,మే2(ప్రజాజ్యోతి): నేషనల్ హెరాల్డ్ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈడీ దాఖలు చేసిన కేసులో వీరిద్దరికీ కోర్టు నోటీసులు

మిగతా1 2లో..

## హైడ్రా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు

### 8న ప్రారంభించనున్న సీఎం రేవంత్

హైదరాబాద్,మే2(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలో భారీ స్పందన పొందిన హైడ్రా ఇప్పుడు ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు సన్నద్ధమవుతోంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ

మిగతా 2లో..




# చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది

స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం

అమరావతి అంటే ఒక నగరం కాదు.. ఒక శక్తి

- 60వేలకోట్ల పనులకు శంకుస్థాపనలు
- ఇవన్నీ ఏపీ ప్రగతికి.. వికసిత్ భారత్‌కు పునాదులు
- అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నగరంగా ఆవిర్భవిస్తుంది
- చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఏపీలో ఐటికి పెద్దపీట
- అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ
- అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం

అమరావతి,మే2(ప్రజాజ్యోతి): ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు.

మిగతా 2లో..

# క్రెడిట్ ఎవరిది..!?

## కులగణనపై పార్టీల గొప్పలు

మావల్లే ప్రకటన అంటూ కాంగ్రెస్ గొప్పలు

మేం ముందునుంచి సానుకూలమేనంటూ కమలాపణలు

పొంతనలేని ప్రకటనలతో రాజకీయ పబ్బం గడుపుతున్న పార్టీలు

కులగణనకు తాము సహకరిస్తామన్న రేవంత్ రెడ్డి

కేంద్రమంత్రులతో కమిటీ ఏర్పాటు చేయాలని వినతి

కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో చెప్పాలని డిమాండ్

రాహుల్, రేవంత్‌రెడ్డిలకు భయపడి తీసుకున్నది కాదు

సామాజిక న్యాయానికి బీజేపీ కట్టుబడి ఉన్నది

కాంగ్రెస్‌లాగా.. ముస్లింలను బీసీ జనాభాలో చేర్చలేదు

తెలంగాణలో కాంగ్రెస్ తూతూ మంత్రంగా కులగణన

- రాష్ట్రంలో కాంగ్రెస్ చేసింది నిజమైన కులగణన కాదు
- రేవంత్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్



కులగణనపై క్రెడిట్ వార్ ఊపందుకుంది. ఓవైపు పాక్‌తో తీవ్ర ఉద్రిక్తతలు , మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ కేంద్రం కులగణన చేపడుతామని కీలక ప్రకటన చేసింది. ఇది అధికార , విపక్షాల మధ్య మాటల యుద్ధాన్ని రాజేసింది. మోదీ నాయకత్వానికి ఇది నిదర్శనమని బీజేపీ అంటుంటే .. రాహుల్ పోరాటానికి ఫలితం దక్కిందని కాంగ్రెస్ నేతలంటున్నారు. కులగణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వాలు సర్వేలు మాత్రమే చేశాయన్నారు. కొన్ని రాష్ట్రాలు సొంతంగా కులగణన చేశాయని , పారదర్శకంగా కులగణన చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన కులగణన తప్పుల తడకగా ఉందన్నారు. 1931లోనే చివరిసారి కులగణన చేశారని అన్నారు అశ్విని వైష్ణవ్. జనాభా లెక్కల్లోనే కులగణన తేలుతుందన్నారు .

హైదరాబాద్(ప్రజాజ్యోతి): ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర క్యాబినేట్ దేశ వ్యాప్తంగా కులగణన చేస్తున్నట్టు ప్రకటించి సంచలనం రేపింది. ఈ క్యాస్ట్ సెన్సెస్ పై తెలంగాణలోని కాంగ్రెస్, బీజేపీలు కుల గణనపై క్రెడిట్ మాదంటే మాదే అంటూ చెప్పుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో నేతల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది.కుల గణనపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. జన గణనలో కులగణనకు తాము సహకరిస్తామన్నారు. కులగణన కోరుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. ఈ విషయంలో మొదటిగా ఆయనకు అభినందనలు చెప్పాలన్నారు. కులగణన విషయంలో దేశానికి మార్గదర్శకంగా నిలిచామన్నారు. దేశంలో అనేక పార్టీలు కులగణన కోరుతున్నామన్నారు. కులగణన విషయంలో కేంద్రమంత్రుల కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. అందులో కేంద్రమంత్రులు, సీనియర్ అధికారులను నియమించాలని సూచించారు. రాష్ట్రంలో 8 పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా వివరాలు సేకరించినట్లు తెలిపారు. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా

మిగతా 2లో..

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

## బీసీ బిల్లును ఆమోదించినందుకు కృతజ్ఞతలు

హైదరాబాద్,మే2(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు.



బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చి 18 శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు బిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో

మిగతా 2లో..

## దోస్త్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

### నేటినుంచి 21వరకు దరఖాస్తులు

హైదరాబాద్,మే2(ప్రజాజ్యోతి): తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో చేరాలనుకునే విద్యార్థులకు దోస్త్ నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్ణ రెడ్డి , కళాశాల విద్యా శాఖ కమిషనర్ శ్రీ దేవసేన సంయుక్తంగా డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్స్ దోస్త్ 2025-26 నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. దీంతో రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు మార్గం సుగమం కానుంది. ఈ సందర్భంగా చైర్మన్ బాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి మూడు విడతల్లో అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. మొదటి దశ అడ్మిషన్ల కోసం ఈ నెల 3వ తేదీ నుండి 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. ఆ తర్వాత, ఈ నెల 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలలు, కోర్సులను ఈ సమయంలో ఎంచుకోవచ్చు. మొదటి దశ సీట్ల కేటాయింపు మే 29న జరుగుతుంది. ఇక, మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 1057 డిగ్రీ కళాశాలలు ఉండగా, వీటిలో 987 కళాశాలలు దోస్త్ పరిధిలోకి వస్తాయి. మిగిలిన 70 కళాశాలలు ఈ పక్రియలో పాల్గొనవు. ఈసారి ప్రవేశాల పక్రియలో బకెట్ సిస్టమ్ ఉంటు-ందని చైర్మన్ తెలిపారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయబడతాయి. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో మొత్తం 4,67,456 సీట్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.



## ఏసీబీ అదుపులో గొర్రెల స్కామ్ నిదింతుడు

హైదరాబాద్,మే2(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన గొర్రెల పంపిణీ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటు-న్న ఏ1 నిందితుడు మొయినుద్దీన్‌ను శుక్రవారం ఉదయం ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. శంషాబాద్ విమానాశ్రయంలో

మిగతా 12లో..

## ఎసిబి కస్టడీకి మాజీ ఈఎన్‌సి హరిరామ్

### అవకతవకలపై కూపీ లాగనున్న ఎసిబి

హైదరాబాద్,మే2(ప్రజాజ్యోతి): కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అవకతవకల కేసులో చంచల్ గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఈఎన్‌సి భూక్య హరిరామ్ ను ఏసీబీ అధికారులు ఐదు రోజులకస్టడీకి తీసుకున్నారు. ఈ నెల 6వ తేదీ వరకు హరి రామ్‌ను ఏసీబీ అధికారులు విచారించనున్నారు. కాళేశ్వరం

మిగతా 12లో..

# కాంగ్రెస్ రంగు తేలిపోయింది

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

బీజేపీతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు

హరీష్ సమక్షంలో బీజేపీ కార్యకర్తల చేరిక

సంగారెడ్డి,మే2(ప్రజాజ్యోతి): పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్షం ప్రజలకు శాపంగా మారిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు చెప్పారు. ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసిపోయిందని, రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని చెప్పారు. ఇకపోతే భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విస్మరించిందని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాన అభివృద్దిని ఆ పార్టీ పూర్తిగా విస్మరించిందన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా తెలంగాణకు ఒరిగిందేమీ

మిగతా 2లో..



## పాలమూరుకు ద్రోహం చేస్తున్న రేవంత్

- పాలమూరు-రంగారెడ్డిపై ముందుకుపడని అడుగు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,మే2(ప్రజాజ్యోతి): పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరిని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డిపై

మిగతా 12లో..



# సంపాదకీయం

## అమరావతి అద్భుత నగరం కావాలి !

అమరావతి సాకారం కాబోతున్నది. ప్రధాని మోడీ పునర్నిర్మాణ పనుల్లో పాల్గొనడం...ఏడాది కాలంగా చంద్రాబు అమరావతి పునర్నిర్మాణానికి అహర్నిశలు కష్టపడడంతో ఆంధ్రప్రదేశ్ కీలక మైలురాయిని చేరుకుంది. నిజానికి జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో అమరావతిని నిర్మించివుంటే చరిత్ర గుర్తించేది. ఇప్పుడు అమరావతి చరిత్రలో జగన్ చోటులేకుండా చేసుకున్నారు. అంతేగాకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లు కాలం వెళ్లదీసారు. చంద్రబాబు విజన్‌కు జగన్ ఆలోచనకు ఎంతో వ్యత్యాసం ఉంది. చంద్రబాబును కాదనుకుని ఒక్క ఛాన్స్ అని అభ్యర్థించిన జగన్‌కు పట్టం కట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఓ పదేళ్లు వెనక్కి పోవడమే గాకుండా అప్పులకుప్పగా మారింది. అప్పులు చేసిన జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలో ముంచారు. యువకుడైన జగన్‌కు నిజంగానే మంచి ఆలోచనలు ఉండివుంటే ఏపి భవిష్యత్ మరోలా ఉండేది. విజన్ ఉండాలి. పట్టుదల ఉండాలి. ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పనులు చేయగలగాలి. బటన్ నొక్కి అప్పులు చేసిన జగన్ విజన్ లేని నేతగానే నిలిచిపోతాడు. ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సమిష్టి ప్రయోజనాలు కూడా ఆశిస్తారు. విద్య,వైద్యం, నీరు,రోడ్లు వంటి సౌకర్యాలపై ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రయత్నాలు సాగుతుండాలి. అందుకే ఇవేవీ లేకపోవడం వల్లనే జగన్ ఐదేళ్ల పాలనలో అనేక అనర్థాలు జరిగాయి. ప్రజలపై అప్పుల భారం పడింది. అందుకే మళ్లీ అమరావతిని రాజధానిగా పునర్నిర్మిస్తామని తెలుగుదేశం కూటమి హామీ ఇచ్చింది. అధికారంలోకి రావడంతో అది సాకారం కాబోతున్నది. గత పదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా పోయింది. అమరావతిని దెబ్బతీసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రాజధాని లేకుండా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనా కాలంలో ఏపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా కొనసాగింది. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండలేదు. అభివృద్ధి వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో లేకుండా జగన్ పాలన సాగించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోయింది. కేసులతో వారిని కోర్టులకే పరిమితం చేస్తే ఇక ఉద్యమంలో కనిపించరన్న ఎత్తుగడతో జగన్ ఏపిని అందకారంలోకి నెట్టారు.రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా కేసులకు కొదవ లేకుండా పోయింది. జగన్ తన ఐదేళ్ల పాలనాకాలంలో కనీసం రైతులతో మాట్లాడ కుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా ఏపి తీవ్రంగా నష్టపోయింది. మొత్తంగా అస్తవ్యస్థ పాలన సాగించారు. హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మాణ సమయంలో చంద్రబాబు నిర్ణయంతో ఇప్పుడు హైదరాబాద్ ఎలా అభివృద్ధిలో పెనవేసుకు పోయిందో కళ్లకు కనిపిస్తోంది. రేపటి అమరావతిలోనూ ఇదే కనిపిస్తుంది. విభజనకు గురైన 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనివార్యంగా ఇప్పుడు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతోంది. ఓ ఐదేళ్ల తరవాత అమరావతితో రూపురేఖలు మారుతాయి. భారత్‌లో ఓ అద్భుత నగరం ఆవిష్కృతం అవుతుందనడంలో సందేహం అవసరం లేదు. ఉమ్మడి ఏపిలో హైదరాబాద్ అనేది తెలుగు వారికి ఒక విద్యా, వ్యాపార, నివాస, ఉపాధి వనరుగా మారిపోయింది. విశాఖపట్నం, విజయవాడ ఆ స్థాయి నగరాలు కావు కనుకనే చంద్రబాబు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతున్నారు. చంద్రబాబును తిట్టి పోసుకుంటున్న వారే రేపు స్తుతిస్తారు. విశాలమైన సముద్ర తీరంతో పాటు, పలు విమానాశ్రయాలు, ఓడరేవులు ఉన్న ఏపి ఇక అమరావతితో మరింతగా అలరారడం ఖాయం. హైదరాబాద్ లాంటి విస్తృత అవకాశాలు గల ఒక నగరం ఆంధ్రకు లేని లోటును అమరావతి తీర్చనుందనడంలో సందేహం లేదు. అంతేకాదు అంతర్జాతీయనగరంగా హైదరాబాద్÷-కు పోటీగా విస్తరిస్తుందనడంలోనూ సందేహం అవసరం లేదు. నిజానికి జగన్ అధికారంలోకి రాకుండా ఉండివుంటే ఈపాటికి అమరావతి సాక్షాత్కరించేది. అమరావతి అంటే... లక్షలాదిగా నివసించే ప్రజలు, ప్రపంచస్థాయి పెద్ద పెద్ద వ్యాపార, వాణిజ్య భవనాలు, పబ్లిక్ పార్క్‌లు, వినోద కేంద్రాలు, ఐకానిక్ నిర్మాణాలు, సువిశాలమైన రహదారులు, నైట్ లైఫ్ వినోద కార్యకలాపాలు అందించే సఫారీ టూర్ల వెసులుబాట్లు, టూరిస్ట్ ఆకర్షణలు. ఇవేగాక అంతర్గత రవాణా సదుపాయాలువంటివన్నీ అందుబాటులోకి వస్తాయి. అనేక సదుపాయాల సముదాయంగా అమరావతి పేరిట ఒక మహానగరం నిర్మించాలన్న చంద్రబాబు నాయుడు సంకల్పం అభినందనీయం. ప్రపంచంలో అనేక నగరాలను తిరిగి, అధ్యయనం చేసిన అనుభం చంద్రబాబుది. ఆయన తన రాజకీయ జీవితం కన్నా తన పేరు చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించే వ్యక్తి. చంద్రబాబు దార్శనికుడు కావడం వల్ల ప్రపంచ స్థాయి నగరంగా 'అమరావతి'కి బలమైన పునాదులు వేస్తున్నారు. తన దార్శనికతతోనే అమరావతిని ఓ అద్భుత వాణిజ్య నగరంగా తీర్చిదిద్దే పనిలో ప్రధానిని ఆహ్వానించి పునాది వేయించడం,పునరావిష్కృతం చేయడం చరిత్రలో నిలిచే మహోజ్వల ఘట్టం. ఇది పూర్తిగా సాకారం కావడానికి కనీసం ఓ దశాబ్ద కాలం పట్టవచ్చు. అప్పటి వరకు చంద్రబాబును ప్రలజు ఆదరిస్తే ఏపిని అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నం చేస్తారు. చంద్రబాబు నాయుడు దార్శనికతకు సజీవ సాక్ష్యంగా చరిత్రలో అమరావతి నగరం నిలిచిపోతుంది. కృష్ణా పరివాహక ప్రాంతంకావడం నీటికొరత లేకుండా అమరావతి అలరారుతందనడంలో సందేహం లేదు. అమరావతి భారతదేశంలో అద్భుత నగరంగా నిలిచిపోతే తెలుగువారందరికీ గర్వకారణమే.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

మొదటిపేజీ తరువాయి..

బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటు-లో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటు-ంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు- బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటు-ంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు- ఉభయ సభలు ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది.





# క్రెడిట్ ఎవరిది..!?

మొదటిపేజీ తరువాయి..

చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కులగణన నిర్ణయం రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డిలకు భయపడి తీసుకున్నది కాదన్నారు. సామాజిక న్యాయానికి బీజేపీ కట్టుబడి ఉన్నందునే తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్‌లాగా.. ముస్లింలను బీసీ జనాభాలో చేర్చి మోసం చేయబోమన్నారు. కులగణన చేయాలని భావిస్తే కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూ మంత్రంగా చేసిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేసింది నిజమైన కులగణన కాదని కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు. మరోవైపు మల్కాజ్ గిరి ఎంపీ బీజేపీ నేత ఈటల మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ జనగణకు శాస్త్రీయత లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి చూపించారని ఆరోపించారు. బీసీ సంఘాలు ఆ జన గణనను బంగాళాఖాతంలో వేశాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రం అధికారంలో ఉన్నప్పుడు జనగణన చేయలేదు. కానీ.. ఇప్పుడు చేయాలని డిమాండ్ చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఒక మాట ఇస్తే దేశమంతా నమ్ముతుందన్నారు. కేంద్రం చేసే కులగనలు బీసీలలో రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యాపరంగా వరంలా మారబోతుందని తెలిపారు. నిజమైన సామాజిక న్యాయం అందిస్తున్న పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారతీయ జనతా పార్టీ మాత్రమే ఈటల అన్నారు . కులగణన కోసం దశాబ్దాల పాటు తమ పార్టీ పోరాడిందని అన్నారు ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్. 2001 లోనే కులగణన కోసం లలూ యాదవ్ డిమాండ్ చేశారని అన్నారు. కేంద్రం నిర్ణయాన్ని ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు పూర్తిగా సమర్థించాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇది తమ కూటమికి అస్త్రంగా పనిచేస్తుందన్న భావనలో ఉన్నారు సీఎం నితీష్‌కుమార్ . గతంలో బిహార్ ప్రభుత్వం చేసిన కులగణనను సుప్రీంకోర్టు కొట్టేసింది.అణగారిన వర్గాలకు న్యాయం చేయడానికి మోదీ కులగణన చేపట్టారని బీజేపీ నేతలు ప్రశంసిస్తుంటే, ఇదంతా రాహుల్ కృషి అని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

# కాంగ్రెస్ రంగు తేలిపోయింది



మొదటిపేజీ తరువాయి..

లేదన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు భాజపా నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణకు భాజపా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. భారాస మొదలుపెట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి జహీరాబాద్ నియోజకవర్గానికి అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు పూర్తి చేయడానికి భారాస పోరాటం చేస్తుంది. తాగు, సాగునీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారాస హయాంలో వచ్చిన నీళ్లు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. వాళ్ల మోసం ప్రజలకు తెలిసిపోయింది. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే. తెలంగాణ అభివృద్ధి మాతోనే సాధ్యమవుతుందని హరీశ్ రావు తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్ మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తయితే జిల్లా మొత్తం సాగు నీటితో సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. బసవేశ్వర ప్రాజెక్టు పూర్తి చేయడానికి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని వెల్లడించారు. తాగు, సాగు నీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బీఆర్ఎస్ ఉన్నపుడు వచ్చిన నీళ్ళు ఇప్పుడు ఎందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో చేరినవారిలో మాజీ ఎంపీటీ-సీ దేశీటి పటేల్, రవి కుమార్, మాజీ సర్పంచ్ తుకారాం, భాస్కరం, సంగశేటి, సంజీవ్, అమృత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది



మొదటిపేజీ తరువాయి..

అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ-కి కొత్త అధ్యాయం మొదలైందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు- చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ- అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు- అందిస్తుందని అన్నారు.ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ-, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుందని చెప్పారు. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు- అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జ్‌లు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు- సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీ-మాల్ అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు..

## బీసీల గురించి కిషన్ రెడ్డికి ఏమి తెలుసు?

హైదరాబాద్,మే2(ప్రజాజ్యోతి):కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బీసీల గురించి ఏమి తెలుసని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో దానం నాగేందర్ మాట్లాడారు. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కిషన్‌రెడ్డికి లేదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కులగణన ఎక్కడ చేయలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణని రోల్ మోడల్‌గా తీసుకొమ్మన్నారని చెప్పారు. బీసీలం అల్ప సంతోషులమని అన్నారు. విమర్శలు ప్రతి విమర్శలు వల్ల సాధించేది ఏమీ లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఇకపోతే దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కులగణన చేసి రోల్ మోడల్‌గా నిలిచామని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్‌లో బీర్ల ఐలయ్య మాట్లాడారు. సాహోసోపేత నిర్ణయాలతో దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. జనగణనలో కులగణన చేస్తామన్న మోదీ కేబినెట్‌కి ధన్యవాదాలు తెలిపారు. దేశం అంత బీసీలకి న్యాయం జరగాలని అన్నారు. ఇక్కడ ఉన్న బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. గతంలో రాహుల్ గాంధీ పాదయాత్రలో ప్రజల సమస్యలు చూసి కులగణన జరగాలని పోరాడారని చెప్పారు. తెలంగాణలో కులగణన రాహుల్ గాంధీ విజన్ అని చెప్పారు. కేంద్రమంత్రి అయ్యి ఉండి కిషన్‌రెడ్డి ఆలోచించి మాట్లాడాలని అన్నారు. ఏ లెక్కల ప్రకారం తమ కులగణన తప్పని కిషన్ రెడ్డి అంటున్నారని నిలదీశారు. రేపు కేంద్రం కులగణన చేసిన తర్వాత ఆ లెక్కలు చూసి చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణని కేంద్రం రోల్ మోడల్‌గా తీసుకున్నందుకు రాష్ట్ర బీజేపీ నేతలకి దిమ్మ తిరిగిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి భారత్‌లో హీరోగా నిలబడటం కేంద్ర మంత్రులు జీర్ణించుకోలేక పోతున్నారని బీర్ల ఐలయ్య అన్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిన్న నిజాలు మాట్లాడారని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని గత పదేళ్లలో అభివృద్ధి చేయలేదని అన్న కవిత మాటలను స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు కవితకి తలసరి ఆదాయం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కొండలు, గుట్టలు, వెంచర్లకు రైతు రైతుబంధు ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కులగణనలో పాల్గొనలేదని.. అప్పుడు కవితకి సామాజిక న్యాయం ఎందుకు గుర్తుకు రాలేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసినప్పుడు కవిత ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నపుడు కవితకి ఏం గుర్తుకురాదని విమర్శించారు.

## సోనియా, రాహుల్‌లకు ఢిల్లీ కోర్టు నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

పంపింది. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటుకు సమాధానం ఇవ్వాలని వారిద్దరికి కోర్టు జారీ చేసిన నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణ మే 7వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈడీ ఇటీవల దాఖలు చేసిన



ఛార్జిషీట్ విచారణ సమయంలో ప్రతివాదుల వాదనలు వింటామని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు.

కొత్త చట్ట నిబంధనల ప్రకారం నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. ఈ నేపథ్యంలో విచారణకు హాజరయ్యేలా వారికి నోటీ-సులు ఇవ్వాలని ఈడీ ఇటీవల ఢిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. బిజెపి నేత సుబ్రమణ్య స్వామి జూన్ 2014లో దాఖలు చేసిన ప్రైవేట్ క్రిమినల్ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు స్వీకరించింది. ఆ తర్వాత ఈ కేసులో 2021లో ఈడీ దర్యాప్తు అధికారికంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఛార్జిషీట్‌పై న్యాయబద్ధమైన విచారణ జరిగే సమయంలో ఎప్పుడైనా అవతలి పక్షంవారు తమ వాదనలు వినిపించే హక్కు ఉంటుందని ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నే అన్నారు. దీనిపై తదుపరి విచారణను మే8కి వాయిదా వేస్తున్నట్లు- పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. కాబట్టి విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ ఇటీవల ఢిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ (ఊ÷ఎస-ౖపష ఉసౖ-ఘసశషౖ).. అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ(÷ఎశ ఏశర), రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఆస్తులున్న ప్రాంతాల్లో (ఢిల్లీ, ముంబయి, లఖ్‌నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించింది. కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు- ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లెయింట్ దాఖలు చేశారు. దీనిపై కోర్టు విచారణ చేపట్టింది.

## హైడ్రా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రత్యేక విభాగానికి ఇటీవల ప్రభుత్వం మరిన్ని




అధికారాలు అప్పగించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా, త్వరలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అనుగుణంగా 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇకపై చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములపై జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు లేదా అధికారులు ఫిర్యాదు చేస్తే, హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే కేసులు నమోదు అవుతాయి. ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్లకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.


**CHANGE OF NAME**

I, Amgoth Hari Kishan, F/o. Amgoth Meenakshi, R/o. H.No. 1-83/A, Road No. 5, RTC Colony, Medchal - 501401. My daughter's (Amgoth Meenakshi), name in Aadhar Card with unique id. 5403 3312 8060.I would like to bring to your kind attention that my daughter (student) name wrongly recorded as, A. Meenaxi in Aadhar. And her actual and correct name is Amgoth Meenakshi and I, urge the authorities to correct accordingly.

Sd/-
**Amgoth Hari Kishan,**
H.No. 1-83/A, Road No. 5,
RTC Colony, Medchal - 501401.
**(M): 8019133291**

## "పది" లో మాంటిస్సోరి వంద శాతం ఉత్తీర్ణత




**అలంపూర్, ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి) :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం పదో తరగతి ఫలితాలను విడుదల చేసింది.స్థానిక మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు 2024%-%25 విద్యా సంవత్సరంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యద్భుతమైన విజయాన్ని సాధించి విద్యా రంగంలో తమ ప్రతిభను చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 71 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా,వారందరూ ఉత్తీర్ణులై వంద శాతం విజయం సాధించారు. వీరిలో 70 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణి మార్కులతో ఉత్తీర్ణుల య్యారు. ఇందులో కర్నె పూజిత 538 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. పాఠశాల డైరెక్టర్ కె. యన్. వి. రవి ప్రకాశ్ మాట్లాడుతూ ఈ విజయం ఉపాధ్యాయుల నిబద్ధత, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకార ఫలితమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల త్యాగం ఫలించిందని, ఈ విజయం పాఠశాల ఖ్యాతిని మరింతగా పెంచిందని తెలిపారు.ఈ గొప్ప విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యా ప్రయాణానికి మరింత సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలియజేశాయి.

## జిల్లా ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**మహబూబ్నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 2** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పిట్టల యాదయ్య. జిల్లా ఉపాధ్యక్షులు శివ శంకర్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు.ఇంకా ముందు ముందు ప్రజలకు రైతులకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేయాలని వారు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి కుర్వ రాములు, అసెంబ్లీ కన్వీనర్ అచ్చుగట్ల అంజయ్య, బీజేపీ పార్టీ వైస్ ప్రసిడెంట్ కృష్ణవర్ధన్ రెడ్డి, పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, ఆఫీస్ ఇంచార్జి సుబ్రహ్మణ్యం, పోతుల రాజేందర్ రెడ్డి, ఓబీసీ జిల్లా కోశాధికారి రాజేష్ కాంలేకర్, వైస్ ప్రసిడెంట్ మడుగు శివశంకర్, మల్లేష్, పాలమూరు మండల అధ్యక్షుడు నాగభూషణం, హన్వాడ మండల అధ్యక్షుడు బాలాగోపి నరసింహ, నాగరాజు, రాజు, దాసు,యాదయ్య వెంకటయ్య,, బానుప్రసాద్, విరయ్య, రాజు తడిరాతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల నుండి చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ స్థాయిలో రాణించగలరు

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల మే 02 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**పదవ తరగతి పరీక్షల్లో 566 మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎస్.అక్షయను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అభినందించారు.శుక్రవారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో చదువుతున్న ఎస్.అక్షయ పదవ తరగతి బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా, ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల నుండి చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ స్థాయిలో రాణించగలరని అన్నారు. విద్య ద్వారా బాలికల సాధికారత పెరుగుతుందని, విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహురుద్దీన్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్



**గద్వాల మే 02 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి జి పి ఎస్ సి) ద్వారా ఎంపికైన 10 మంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.శుక్రవారం ఐడిఓసి కలెక్టర్ చాంబర్ నందు ప్రభుత్వ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-%××% ఎంపికైన అభ్యర్థులు జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్,నియమితులైన ఉద్యోగులకు అభినందనలు తెలుపుతూ,వారు తమ హాస్టల్స్‌లో విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని,విద్యార్థుల భద్రత, ఆహారం, వసతి మొదలైన వాటిపై శ్రద్ధ పెట్టి పనిచేయాలని సూచించారు. నియామక పత్రాలు అందుకున్న వారికి వివిధ ప్రాంతాల్లోని హాస్టల్స్‌లో బాధ్యతలు అప్పగించబడ్డాయని తెలిపారు. మన్నె సాయి సౌజన్యకు అల్లంపూర్ మండలంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల హాస్టల్, సురేష్ గౌడ్‌కు మల్దకల్ మండలంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్,బస్వరాజుకు గట్టు ప్రాంతంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్,రమేష్‌కు గద్వాల్‌లోని ప్రభుత్వ ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్,ఆంజనేయులుకు గద్వాల్‌లోని ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ హాస్టల్ - బి,రామ్ గోపాల్‌కు మనోపాడ్ ప్రాంతంలోని ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ హాస్టల్,జయరాంకు రాజోలి ప్రాంతంలోని ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ హాస్టల్,శేషన్నకు ఉండవెల్లి ప్రాంతంలోని ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ హాస్టల్,నరేష్‌కు వల్లూరు ప్రాంతంలోని ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ హాస్టల్,ప్రసాదుకు అలంపూర్ మండలంలోని ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో నియామకాలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి సరోజమ్మ ,తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్, మే 02 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ మండలపరిదిలోని గన్యాగుల, పెద్దముద్దునూర్ గ్రామాలలో %ఖాజా% ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం గన్యాగుల గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులనులతో పాటు సీసీ రోడ్డు పనులకి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సౌకర్యంగా ఉండేందుకే ప్రభుత్వం గ్రామాలలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మండల ప్రెసిడెంట్ కోటయ్య,ఎంపీటీసీలు గోపాల్ రెడ్డి,శ్రీను,మండల కాంగ్రెస్ నాయకులు ఇరు గ్రామాల కార్యకర్తలు,రైతులు,డైరెక్టర్లు, పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించరాదు

పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి పబ్లిక్ మీటింగులు కార్యక్రమాలు చేయరాదు

మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ డి జానకి



**మహబూబ్నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 2:** శాంతి భద్రతలకు విఘాతం కలిగించరాదని జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు. శుక్రవారం నాడు ఆమె మాట్లాడుతూ ఈనెల 30 వరకు జిల్లా అంతటా పోలీస్ యాక్ట్ 1861 అమల్లో ఉంటుందని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.1861 అమల్లో ఉన్నందున జిల్లాలోని సబ్ డివిజన్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నంత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎలాంటి పబ్లిక్ మీటింగ్ గాని ఊరేగింపులుగాని ధర్నాలు చేయరాదని ఆమె తెలిపారు. నిషేధిత ఆయుధాలు అయిన కత్తులు. చాకులు. కర్రలు. తుపాకులు జెండాలు లాంటి పేలుడు పదార్థాలను వాడరాదని ఆమె తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చిరాకు కలిగించకుండా నాయకులందరూ ప్రజలకు సహకరించాలని ఆమె అన్నారు. జన సమూహం గుంపులు గుంపులుగా రాళ్లను జమ చేయడం అలాంటివి చేయరాదని లౌడ్ స్పీకర్లు, డీజే లు వంటివి పెట్టరాదని అలాంటివి పెట్టినట్లయితే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆమె అన్నారు. ఎవరైనా ఈ పోలీస్ యాక్టివ్ అమల్లో ఉండంగా ఎలాంటివైనా కార్యక్రమాలు చేస్తే చట్టాన్ని ఉల్లంఘిస్తే1861 యాక్ట్ కింద శిక్షారుడు అవుతారని ఆమె తెలిపారు.

## చెక్పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండాలి

– ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 02 (ప్రజా జ్యోతి):** రబీ సీజన్లో నారాయణపేట జిల్లాలోకి పోరుగు రాష్ట్రం నుండి అక్రమంగా వరి ధాన్యం రాకుండా ఉండేందుకు ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో బార్డర్లో ఏర్పాటుచేసిన సమీస్తాపూర్ చెక్పోస్టును ఎస్సై కృష్ణంరాజు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చెక్ పోస్ట్ దగ్గర విధులు నిర్వర్తించే పోలీసు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా చూడాలని ప్రతి వాహనానీ తనిఖీ చేస్తూ వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. వరి ధాన్యం వాహనాలు వస్తే రెవెన్యూ అధికారులకు అప్పగించాలని లేదా వాహనాలను తిప్పి పంపియాలని సూచించారు. చెక్పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండి వచ్చి పోయే వాహనాలను జాగ్రత్తగా గమనిస్తూ వాహనాలను తనిఖీ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలి

రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖామత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి




**గద్వాల మే 02(ప్రజా జ్యోతి ప్రతినిధి):** భూ భారతి చట్టం నిబంధనల మేరకు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుతో కలిసి భూ భారతి చట్టం,రెవెన్యూ సదస్సులు,నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ,ఇందిరమ్మ ఇండ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు.జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు.మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు.కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు.అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు.నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్,పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు.పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా,పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు,నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు.సీసీ కెమెరాలు,అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని



అన్నారు.ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని,పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని,ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పునరావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు.పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని,ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని,అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు,పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని మంత్రి అధికారులకు తెలిపారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,ఎస్పి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, తహసీల్దార్ లు, సంబంధిత హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశవర్కర్ అనారోగ్యంతో మృతి

– నివాళులర్పించిన బాసు హనుమంతు నాయుడు





**గద్వాల(ప్రజా జ్యోతి) మే 02:** గట్టు మండలం బల్గెర గ్రామంలో ఆశ వర్కర్ శకుంతలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు,అట్టి విషయం తెలుసుకొన వెంటనే వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి న గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయూడు. హనుమతు వెంట బాసు గోపాల్,శ్రీ రాములు, డేవిడ్, సామెలు, మద్దిలేటి, బాసు బొజ్జయ్య నాయుడు, పొగాకు ఈరన్న, తిమ్మప్ప, నరసింహులు తదితరులు ఉన్నారు.

## భూభారతి చట్టం అమలులో భాగంగా ఇటిక్యాల మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశాం

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల మే 02 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** భూ భారతి చట్టం అమలుకు ఈ నెల 5 నుంచి 16 వరకు ఇటిక్యాల మండలాన్ని పైలట్‌గా ఎంపిక చేసినందున,తహసీల్దార్లు పూర్తిగా సిద్ధంగా ఉండి ప్రజల భూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు భూభారతి చట్టం,రెవెన్యూ సదస్సు పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టట్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా, జిల్లాలోని ఇటిక్యాల మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మండలంలోని తేది:-05.05.2025 న గోపాల్ దిన్నె,06న వావిలాల,07న పెద్ద దిన్నె, 08న సత్తర్ల,09న ఎం.ఆర్.చెరువు,12న షాదాబ్,13న ఇటిక్యాల,14న చాగాపురం, 15న మునగాల,16న ఉదండాపురం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి భూ సంబంధిత దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇటిక్యాల మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసిన నేపథ్యంలో అక్కడ అవసరమైన సిబ్బంది,టీమ్స్,అవసరమైన పత్రాలు,రిజిస్టర్లు మొదలైనవి ముందుగానే సిద్ధం చేయాలని తహసీల్దార్లకు సూచించారు.ప్రతి గ్రామం వారీగా మొత్తం సర్వే వివరాల జాబితాను తయారుచేసి అందుబాటులో ఉంచాలని సూచించారు సమస్యల కేటగిరీల ఆధారంగా పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రజల భూ సమస్యలపై స్వయంగా దరఖాస్తులు తీసుకోవాలని,ప్రతి దరఖాస్తు సమగ్రంగా పరిశీలించబడేలా తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ చూపి పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను ప్రతి రోజు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, రోజువారీగా వాటిని నవీకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శుల సహకారంతో కార్యక్రమంపై ప్రచారం నిర్వహించి,ప్రజలకు అవగాహన కల్పించి,ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారమే ఈ కార్యక్రమపు ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేసి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, తహసీల్దార్లు వీర భద్రప్ప,నరేష్,డిప్యూటీ తహసీల్దార్ నందిని,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగ ఇసుక తరలిస్తున్న 03 ట్రాక్టర్ల పట్టివేత

– మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే02:**మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తుంటే ఈరోజు ఉదయం 03 ట్రాక్టర్లను టాస్కోర్స్,మద్దూర్ పోలీసులు గొర్లొని బావి శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి 1) మల్లప్ప, 2) కేశవులు 3) కృష్ణప్పల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మద్దూర్ ఎస్సై విజయ్ గారు తెలిపారు. మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఎవరైనా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.



## పులుకుర్తిలో 1,116 మంది దంపతులచే ధన్వంతరి సహిత హనుమాన్ మహాయజ్ఞం



**దామెర, మే 02 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామంలో 1,116 మంది దంపతులచే ధన్వంతరి సహిత హనుమాన్ మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్టు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ గురుభవాని తెలిపారు. మే 2, 3, 4 (శుక్ర, శని, ఆది) ఈ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు శ్రీ బాల మానస మహా విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ గురుభవాని తెలిపారు. శ్రీ గణపతి సహస్ర మోదక వాసవి కన్యకా పరమేశ్వరి మహాలక్ష్మి సహిత ధన్వంతరి సహిత హనుమాన్ ఆరవ మహాయజ్ఞం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పులుకుర్తి గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న "శ్రీ బాల మానస మహా విద్యాపీఠం - పులుకుర్తి" వారి ఆధ్వర్యంలో ఈ మహాయజ్ఞం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం గోపూజ, గణపతి పూజ, రిత్విక్ వర్ణము, యాగశాల ప్రవేశం, నవగ్రహ చతు షష్టి క్షేత్రపాలక వాస్తు క్షేత్రపాలక ప్రధాన కలశ స్థాపన గణపతి సహస్ర మోదక హావనము జరిపించారు. 3వ తేదీ శనివారం ప్రాతః కాల మండప పూజలు అనంతరం లక్ష్మీనారాయణ సహిత కమలాత్మిక మహాలక్ష్మి హోమం చేయనున్నారు. 4వ తేదీ ఆదివారం 1,116 మంది దంపతులచే మహాయజ్ఞం అనంతరం పూర్ణాహుతి ఆశీర్వచనం చేయనున్నారు.



హోమం చేయాలనే సంకల్పం కలిగి ఉన్న సామాన్యులకు అందుబాటులో ఉందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ హోమంలో పాల్గొనే వారు రూ. 1516 లు చెల్లించి హోమంలో పాల్గొనవచ్చని తెలిపారు. హోమం లో పాల్గొనేవారు పేరు నమోదు చేసుకోవాలని ట్రస్టు సభ్యులు కోరారు. హోమ సామాగ్రి పూజ సామాగ్రి అంతా ట్రస్ట్ వారే సమకూర్చనున్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ - మనందరి బాధ్యత

**కొడకండ్ల రూరల్, మే 2 (ప్రజా జ్యోతి):** దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యమవ్వాలనీ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందన్న ఉద్దేశ్యంతో, ఏఐసీసీ మరియు పీసీసీ ఆదేశాల మేరకు శుక్రవారం కొడకండ్ల మండలం రామవరం గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ సన్నాహ సమావేశం మరియు పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాలకుర్తి ఎంఎల్ఏ యశశ్విని రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. పాదయాత్ర రామవరం గ్రామంలో కొనసాగగా, ప్రజలు, మహిళలు కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్ర భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం, దేశాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదాలతో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి




మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా "జై బాపు, జై భీమ్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. చేతిలో గాంధీ, అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని పాదయాత్రలో పాల్గొన్న ప్రజలందరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగమని, దానిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల ఏఎంసి చైర్మన్ నల్లా ఆండాళ్ శ్రీరామ్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు సురేష్ నాయక్, యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, యకేష్, ప్రజా ప్రతినిధులు, బ్లాక్ మండల నాయకులు, స్థానిక ప్రజలు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో అన్నదాతకు తీరని నష్టం

- తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ







**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 2 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండల కేంద్రంలోని ఎర్ర చెరువు సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి పరిశీలించారు. తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నదాతకు నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎక్కువ మొత్తంలో హమాలీలను ఏర్పాటు చేసి తడిసిన ధాన్యం మొలకెత్తక ముందే మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ, సహకార శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతుల పంటల వివరాలను నమోదు నివేదిక అందించాలని పేర్కొన్నారు. తడిసిన ధాన్యం వివరాలు పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి అందించి నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, సహకార శాఖ అధికారి వాలియా నాయక్ తహసీల్దార్ ప్రహ్లాద రాథోడ్, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 2 :** ఎండలు, వడగాలులతో జరిగే ప్రమాదాలు పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, అకాల వర్షాలు వల్ల భూమి నుండి వేడి వస్తుందని, ఎండ తీవ్రత కూడా అధికంగా ఉంటున్నందున ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య సంరక్షణ చర్యలు పాటించాలని సూచించారు. ఎండబారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయాల్లో ఇండ్ల నుండి బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావొద్దని అన్నారు. ఉష్ణోగ్రతలు పెరిగుతున్న నేపథ్యంలో వడ దెబ్బ తగలడం, ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. వడదెబ్బకు గురైతే ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఎండల్లో చిన్నారులు, వయోవృద్ధులతో ప్రయాణం శ్రేయస్కరం కాదని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ తగలకుండా గొడుగు, కండువా, టోపితో కవరు చేసుకోవాలని సన్నారు. తరచుగా మంచినీళ్ళు త్రాగాలని సూచించారు. వదులుగా ఉన్న కాటన్ దుస్తువులు ధరించాలని తెలిపారు. ఎండ అధికంగా ఉన్న సమయాల్లో ప్రయాణాలు వాయిదా వేసుకోవాల తెలిపారు. వడదెబ్బకు గురికాకుండా తరచుగా ఓ.ఆర్.ఎస్ ద్రావణం, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవడం వల్ల వడదెబ్బ బారిన పడకుండా ఉండటానికి అవకాశం ఉందని అన్నారు. ఎండలు వల్ల చర్మంపై ఎర్రటి దద్దుర్లు, పొడిబారడం లాంటి మార్పులను ప్రజలు గమనించాలని తెలిపారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రులల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయాలని అన్నారు. నిల్వ ఉన్న ఆహారం, వేపుళ్ల, ఆరు బయట ఆహార పదార్థాలుకు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## మాజీ మంత్రి పరామర్శ



**కొడకండ్ల రూరల్, మే 2(ప్రజా జ్యోతి) :** మండలంలోని లక్ష్మక్కపెల్లి బీఆర్ఎస్ గ్రామా పార్టీ అధ్యక్షులు కాటూరి కృష్ణమూర్తి తండ్రి కాటూరి యాదగిరి స్వామి శుక్రవారం తెల్లవారుజామున ఆనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృత దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామా నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో 63 మంది పోలీసు సిబ్బంది బదిలీ

### ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 2 (ప్రజా జ్యోతి) :** సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలో 63 మంది పోలీసు సిబ్బందినీ బదిలీ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒక పోలీసు స్టేషన్‌లో ఐదు సంవత్సరాలు పనిచేసిన సిబ్బందికి స్థానచలనం కల్పించారు. పోలీసు స్టేషన్‌లలో ఖాళీలను సిబ్బందికి తెలుపుతూ, సీనియారిటీ ప్రకారం పోలీసు స్టేషన్‌లను కేటాయించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన బదిలీల్లో మొత్తం 63 మంది ట్రాన్స్ఫర్ కాగా 52 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, ఏడుగురు మహిళా కానిస్టేబుళ్ళు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ఇద్దరు (అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు) ఏఎస్ఐ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, జిల్లా పోలీసు కార్యాలయ ఏవో వసీం ఫర్హాన, ఎస్ బి ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ డీపీఓ సూపరింటెండెంట్ వంశీ, ఎస్సై శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శివరాం రెడ్డి, సీసీ ఫసియోద్దీన్ పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కులగనన చారిత్రాత్మక నిర్ణయం




**చిట్యాల( ప్రజా జ్యోతి) మే 2 :** దేశవ్యాప్త కుల గణన చారిత్రాత్మక నిర్ణయం అని బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు గత రెండు రోజుల క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్గం దేశవ్యాప్త కులగనన చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడుతూ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి బీసీలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రుణపడి ఉన్నారని ఎన్నో సంవత్సరాలుగా బీసీలను జెండాలు మోసే బానిసలుగానే వివిధ రాజకీయ పార్టీలు చూసాయని కానీ భారతీయ జనతా పార్టీ బీసీలకు రాజ్యాధికారం అందాలని ప్రతి ఒక్క బిసి రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదగాలని ఆశించి ఈ నిర్ణయం తీసుకోవడం ద్వారా దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీ కి రుణపడి ఉన్నారని ఆయన అన్నారు భారతీయ జనతా పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడే పార్టీ అని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రజలంతా ఏకతాటి మీద నిలబడి నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీకి అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య బీజేపీ సీనియర్ నాయకులు చెక్క నరసయ్య గుండ సురేష్ గజనాల రవీందర్ ఓదెల శ్రీహరి నల్ల శ్రీనివాస్ రెడ్డి, మైదం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అసలైన భాగస్వాములు శ్రామికులే,



**శాయంపేట మే 2 ప్రజాజ్యోతి :** అభివృద్ధిలో అసలైన భాగస్వాములు శ్రామికులని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం లో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మారపల్లి రాజేందర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నిరుపేద కార్మికులకు పండ్లు మరియు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాభాలే ధ్యేయంగా అతి తక్కువ వ్యయంతో కార్మికులను వెట్టి చాకిరి చేయిస్తున్న యాజమాన్యంపై పోరాటాలు చేసి రోజువారి పని దినాన్ని 8 గంటలకు అమల్లోకి తెచ్చి న ఘనత కార్మికుల ఐక్యతకు నిదర్శనం కార్మికుల కర్షక రైతు కూలీలకు అండగా ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల కు పెంచిన దినసరి కూలి 300 రూపాయలను వెంటనే అమలులోకి వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, దుబాస్ కృష్ణమూర్తి మారేపల్లి రాజు కట్టయ్య బాసని రవి మార్కండేయ ప్రపంచ రెడ్డి అక్కపాక రాజు రాము పరమేశ్వర్ రమేష్ కోల శీను వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయిలు చేసిన పనికి.. చేతికి అందిన పంట అగ్గి పాలు..



- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు
- పోలీసులకు ఫిర్యాదు.. నిందితులను గుర్తించాలని డిమాండ్

**దామెర, మే 02 (ప్రజాజ్యోతి) :** ఆకతాయిలు చేసిన పనికి చేతికి అందిన పంట అగ్నికి ఆహుతి అయ్యింది. హనుమకొండ జిల్లా దామెర మండలం తక్కళ్లపాడు గ్రామానికి చెందిన దాడి బిక్షపతి తన వ్యవసాయ భూమిలో మొక్కజొన్న పంట వేశాడు. అట్టి మొక్కజొన్న కంకులను గత రెండు రోజులుగా కూలీలతో తీయించి సంచులలో నింపాడు. ఇదిలా ఉండగా గురువారం రోజున కుటుంబ సమేతంగా ఓ శుభకార్యానికి వెళ్ళాడు. ఇది గమనించిన దుండగులు అతని పంట చేన్లో నిప్పు అంటించి వెళ్లిపోయారు. ఆకతాయిలు చేసిన పనికి చేతికి అందిన పంట అంతా బూడిదయింది. మొక్కజొన్న పంటతో పాటు వ్యవసాయ భావిలోని మోటార్ పైపులు, విధ్యుత్ పవర్ వైర్లు అగ్నికి అహుతయ్యాయి. శుభకార్యం ముగించుకొని గ్రామానికి వచ్చిన బిక్షపతి కుటుంబ సభ్యులకు గ్రామంలోని పలువురు జరిగిన సంఘటన తెలియపరచడంతో వ్యవసాయ భావి వద్దకు చేరుకున్నారు. అప్పటికే మొక్కజొన్న పంట అంతా బూడిదయింది. ఈ సంఘటన చూసి బిక్షపతి కుటుంబ సభ్యుల విలపించారు. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు. ప్రభుత్వ నుండి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు. గ్రామంలోని పలువురు ముఖ్య నాయకులు కాలి బూడిదైన బిక్షపతి మొక్కజొన్న చేనును పరిశీలించి తమ సానుభూతిని తెలియపరిచారు. సుమారుగా నాలుగు లక్షల నష్టం జరిగినట్టు బిక్షపతి పత్రిక విలేకరులకు తెలియపరిచాడు.

## కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిళి వెంకట్రాం నరసింహారెడ్డికి డిసిసి పదవి ఇవ్వాలి

### శివాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లు..



**ఎల్కతుర్తి మే 2 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని శివాలయంలో పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డికి డిసిసి పదవి ఇవ్వాలని కోరుతూ మహిళ కాంగ్రెస్ నాయకురాలు గొడిశాల సంధ్య ఆధ్వర్యంలో మహిళ కాంగ్రెస్ నేతలు ప్రత్యేక పూజలు జరిపి శివునికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు అయిన పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేశారని, మంచి మనసున్న నాయకుడు, నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తీర్చడంలో ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటారని అన్నారు. కావున పార్టీ తగిన గుర్తింపుని ఇచ్చి డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొడిశాల సంధ్య, గొడిశాల భారతి, గొడిశాల వజ్రమ్మ, పాలకుర్తి రాజేశ్వరి, చందుపట్ల రుక్మిణి, అపర్ణ, విజయ, లక్ష్మి, పావని, రజిత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**భీమదేవరపల్లి మే 2 ప్రజాజ్యోతి :** మండలంలోని ముల్కనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1986 1987 సంవత్సరము లో పదవ తరగతి చదివిన విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 38 సంవత్సరాల క్రిందట తాము చదువుకున్న పాఠశాల రోజులు గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు .రాబోయే రోజుల్లో ఆరోగ్యం గురించి మెలకువలు పాటించాలని గుర్తు చేసుకున్నారు. కలిసి సహపంక్తి భోజనం చేశారు. మృతి చెందిన చదువు చెప్పిన గురువులు తోటి మిత్రులకు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో చొల్లేటి సదాలక్ష్మి, మారేపల్లి అనిత రాణి, శారద, అలిగిరెడ్డి సదాశివరెడ్డి, గుడికందుల ప్రభాకర్, గిరబోయిన కొమురయ్య, చిదురాల శ్రీనివాస్, గంజి రాజమౌళి, మాడుగుల శ్రీనివాస్, అరకాల విక్రమ్ కుమార్ లతో పాటు 60 మంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు, నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలి

- ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇండ్లు మంజూరు చేయాలి
- సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్



**చెన్నారావుపేట మే02( ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జన్ను రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇల్లు కట్టించాలని అన్నారు. పూర్తిస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించి లబ్ధిదారులను గుర్తించి పార్టీలకు అతీతంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. 60 గజాల్లో ఇల్లు సరిపోయే పద్ధతిలో లేదని ఒక కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉండి వారికి పెళ్లి అయి ఉంటే వారికి పరిస్థితి ఏమిటి అని అన్నారు అందులోనే కిచెన్, బెడ్ రూమ్, హాల్ లాంటివి కట్టిస్తామని చెబుతున్న ప్రభుత్వం ఆ ఇల్లు కుటుంబానికి సౌకర్యం వంతంగా ఉంటుందా అనేది ఒకసారి ఆలోచించాలని అన్నారు 60 గజాలలో ఇల్లు నిర్మాణం అనేది ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రభుత్వమే ఐదు లక్షలతో లబ్ధిదారునికి ప్రభుత్వమే ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని అన్నారు.

## కుల సంఘాల భవనాల నిర్మాణాన్ని ప్రారంభించిన మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్



చేన్నరావుపేట మే 02(ప్రజా జ్యోతి) : చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గొల్ల కురుమ సంఘం భవనం విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని సుమారు 10 లక్షల రూపాయలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నిర్మాణ పనులను మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ స్దానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా కుల సంఘాల పెద్దలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ వర్క్ ఇన్స్పెక్టర్ రఘు కుండే కట్టయ్య రుద్రమచారి మంగ సదయ్యహంస విజేందర్ చలేందేర్ చారితదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థులు వేసవి స్పోర్ట్స్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరీ వెంకట్రామ నరసమ్మ**

తుంగతుర్తి, మే 2,(ప్రజా జ్యోతి): వెంపటి స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడల శిక్షణ శిబిరాన్ని విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరీ వెంకట్రామ నరసమ్మ శుక్రవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో కబడ్డీ క్రీడాకారుడు శిక్షణ శిబిరం డైరెక్టర్ చిటిపాక మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత శిక్షణ శిబిరాన్ని స్థానికలతో కలిసి రామనరసమ్మ ప్రారంభించి మాట్లాడారు.క్రీడలకు, ఉద్యోగాలకు నిలయమైన వెంపటి గ్రామంలో జిల్లాలోనే ఏ




గ్రామంలో నిర్వహించనీ విధంగా మన గ్రామంలో పేద విద్యార్థులకు నిర్వహించే ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డైరెక్టర్ చిటుపాక మహేష్ మాట్లాడుతూ...పిల్లలకు వేసవి శిక్షణ శిబిరంలో ఖో–ఖో,వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, క్రీడలలో శిక్షణ ఇస్తారనీ అన్నారు. ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. పిల్లలను ఉత్తమ క్రీడాకారులుగా తయారు చేయడానికి వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ పిల్లలను చరవాణి, చెడు వ్యసనాల వైపు వెళ్ళకుండా, క్రీడలపై ఆసక్తి కల్పించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే: ఎంపీఓ ఝాన్సీ

ప్రజాజ్యోతి శీర్షికతో ముఖాముఖిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే వివరాలు వెల్లడించిన ఎంపీఓ

నాంపల్లి, మే ,02(ప్రజాజ్యోతి): మండలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు మండల పంచాయతీ అధికారి ఝాన్సీ పేర్కొన్నారు. ఆమె



ప్రజాజ్యోతి శీర్షికతో ముఖాముఖి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 501ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మరో వారం రోజుల్లో లబ్ధిదారుల పేర్లు అధికారికంగా వెల్లడిస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం జిపి వర్కర్స్, భూమిలేని నిరుపేదలకు, ఒంటరి మహిళలు, ఒకే కుటుంబంలో ముగ్గురు, నలుగురు అన్నదమ్ములు కలిసి ఉంటే వాళ్లలో ఒకరికి, వితంతువులకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమునకు ఎలాంటి నిర్దిష్ట ప్లాను లేదు.లబ్ధిదారుడు తన సొంత నిబంధనల మేరకు ఇంటి నిర్మాణములు తన ఇష్టం రీతిలో నిర్మాణం కాకుండా కొలతలు 400 – 600 చదరపు అడుగులు లోబడి నిర్మించాలి. ఇంటిలో తప్పకుండా వంటగది, పడక గది, మరుగుదొడ్లు వసతులు ఉండేటట్లు నిర్మించాలి. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ నాలుగు విడతల్లో పూర్తి అవుతుందన్నారు.1) బేస్మెంట్ నిర్మాణం పూర్తి చేసిన పిదప రూ.1లక్ష..2)పై కప్పు గోడలు నిర్మాణం పూర్తిగా మించిన తర్వాత రూ.1లక్ష..3)ఆర్ సి సి పై కప్పు వేసిన తదుపరి రూ.2లక్షలు...4)ఇంటి పూర్తి నిర్మాణము ఉండగది. రూ.1లక్ష .. మొత్తము రూ.5లక్షలు విడుతల వారీగా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.

## కార్మికులను బానిసత్వంలోకి నెట్టడమే మోడీ ప్రభుత్వ లక్ష్యం: ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్. జనార్ధన్

పార్టీ జెండాలతో రాచకొండ జనార్ధన్

ఆలేరు, మే 2(ప్రజా జ్యోతి): దేశ కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టడమే ఆర్ఎస్ఎస్, బీజేపీ మోడీ ప్రభుత్వ




అసలైన లక్ష్యమని ఐఎఫ్టీయూ (ఇండిపెండెంట్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్. జనార్ధన్ మండిపడ్డారు. శుక్రవారం ఆలేరు మండలంలోని శాయిగూడెం గ్రామంలో 139వ మేడేను భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు ఆలేటి వెంకటేష్ ఐఎఫ్టీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్. జనార్ధన్ మాట్లాడుతూ, కేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికే 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ ల రూపంలో కార్మికుల హక్కులను గాలికొదిలేస్తోందని విమర్శించారు. సొమ్ము కొడిది సో కొక్కడిది అన్న తీరుతో మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, కోట్లాది రూపాయల ప్రజా సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టే విధంగా అంబానీ, అదానీలకు ఎర్రతివాచి (రెడ్ కార్పెట్) పరుస్తోందన్నారు. దేశ ప్రజల అభిమతాన్ని వ్యతిరేకించే విధానాలను ఎత్తిచూపినవారిపై భయోత్పత్తి చర్యలు తీసుకుంటూ, ఛత్తీస్‌గఢ్‌లో ఆదివాసీలను, మావోయిస్టులను ఆపరేషన్ కగార్ పేరిట చట్ట విరుద్ధంగా కాల్చిచంపుతున్నారన్నారుజిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్ మాట్లాడుతూ, సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా కార్మికులను కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల కింద బానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. శాశ్వత ఉద్యోగాల స్థానంలో ఈ విధానాలు కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. కార్మికులు ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికులు మొలుగోజు నరసింహ చారి, బొడ్డు జహంగీర్, కుండే కుమార్, బొడ్డు చందు, ముద్దేపాక శేఖర్, ముద్దేపాక లింగయ్య, మైల నాగరాజు, కొమ్మిడి గోపాల్ రెడ్డి, గోవింద్ పరమేష్, మైల శ్రావణ్, బోగారం మురళి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో పూర్వ వైభవం తెస్తాం:రుద్రవరం యాదగిరి

చిట్యాల మండలంలో పలు గ్రామాలలో జెండా టీడీపీ ఆవిష్కరణ

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ కృషి

చిట్యాల మే 02 (ప్రజా జ్యోతి): నకిరేకల్ గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా





ఎగరవేస్తామని నకిరేకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు రుద్రవరం యాదగిరి అన్నారు.శుక్రవారం నాడు చిట్యాల మండలంలోని వట్టిమర్తి,గుమ్మల బావి,వణిపాకల,శివనేనిగూడెం, వెలిమినేడు గ్రామాలలో టిడిపి కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ కూడు,గూడు,గుడ్డ అనే నినాదంపై ఆనాడు పేదవాడి అభ్యున్నతి కోసం నందమూరి తారక రామారావు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీపేదల పక్షాన నిలబడింది తొమ్మిది నెలల్లో అధికారంలోకి రాగానే భారతదేశంలోని ఎక్కడా లేని విధంగా ఇక్కడ పేదవాడికి రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు

అలాగే ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని అన్నారు.ముఖ్యంగా పార్టీ ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి కార్యకర్త ప్రతి పేదవాడు కోరుకుంటున్నాడని అన్నారు.ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో తెలుగుదేశం పార్టీ అభిమానులు ఉన్న నాయకత్వం లోపంతో ఈరోజు బయటకురాని కార్యకర్తలు ఎందరో ఉన్నారు కానీ ఈరోజు ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేస్తాము తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు చిన్న సమస్య వచ్చినా మేము ఉన్నాము అంటూ అండగా నిలబడతామని అన్నారు. రాబోయే రోజుల్లో అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన తిరిగి పార్టీని బలోపేతం చేసి వచ్చే ప్రతి స్థానిక ఎన్నికలలో కచ్చితంగా పోటీ చేస్తాం నకిరేకల్ గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల పార్టీ అధ్యక్షులు కొంపల్లి అశోక్,జినుకల లింగస్వామి,నార్కెట్ పల్లి అధ్యక్షులు బండారపు శివ, పార్లమెంట్ మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య,పార్లమెంట్ ఏసి సెల్ నాయకులు చింత లక్ష్మణ్, మాజీ మండల కార్యదర్శి చింత రాజు,అమరోజు ఉపేందర్,మేడి లింగయ్య నూనె అంజయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మదర్ డైరీకి ప్రభుత్వం 50 కోట్లు మంజూరు చేయాలి: పాలరైతుల సంఘం డిమాండ్

మదర్ డైరీ చైర్మన్ కు వినతిపత్రం అందజేస్తున్న మంగ నర్సింలు

ఆలేరు, మే 2(ప్రజాజ్యోతి): నష్టాల్లో కూరుకుపోయిన మదర్ డైరీ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం యాభై కోట్ల రూపాయలు మంజూరు చేసి, సంస్థను ఆదుకోవాలని తెలంగాణ పాల రైతుల సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం హయత్‌నగర్‌లోని మదర్ డైరీ సంస్థలో చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తూ, సంఘం రాష్ట్ర కన్వీనర్ మంగ నరసింహులు, కో–కన్వీనర్ పెసరకాయల జంగారెడ్డి ఈ మేరకు ప్రభుత్వాన్ని కోరారు. మదర్ డైరీ సంస్థ ఇటీవల ఐదు నెలలుగా బిల్లులను చెల్లించకపోవడంతో పాడి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నష్టాలకు రైతులు కారణం కాదని, పాలకవర్గాల అస్తవ్యస్త పాలన వల్లే ఈ పరిస్థితి వచ్చిందని విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఇన్సెంటివ్ మొత్తాన్ని తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీగా పేర్కొన్న లీటరుకు రూ. 5 ఇన్సెంటివ్‌ను అమలు చేయాలని, ప్రతి పది రోజులకు పాల బిల్లులను చెల్లించాలని వారు సూచించారు. ప్రైవేటు పాల సేకరణను



నియంత్రించి, మదర్ డైరీ పాల ధరలను పెంచి సంస్థను ఆదుకోవాలని కోరారు. పాడి పశువులకు యాభై శాతం సబ్సిడీపై దాన్యాన్ని, ఎనభై శాతం సబ్సిడీపై గడ్డి కోసే యంత్రాలను అందజేయాలని డిమాండ్ చేశారు. పాడి పశువులకు, రైతులకు బీమా సౌకర్యం కల్పించి ఆ బీమా ప్రీమియంను ప్రభుత్వం భరిస్తే గాని రైతులకు నష్టనివారణ కలుగదని పేర్కొన్నారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు తొంభై శాతం సబ్సిడీపై పాడి పశువులను ఇవ్వాలని, పశువుల కొట్టం నిర్మాణానికి రూ. 2 లక్షల సబ్సిడీ, రైతులకు రూ. 3 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మధుసూదన్ రెడ్డి, పాలరైతు నాయకులు బి. మహేందర్ రెడ్డి, కే. శివరామిరెడ్డి, బండి నాగయ్య, సందిల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో మహేష్ బాబుకు 34 వేల రూపాయలు అందజేసిన గ్రామ యువత

నేరేడుచర్ల మే 2 (ప్రజా జ్యోతి) నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన యడవల్లి



మహేష్ బాబు తల్లిదండ్రులు యడవల్లి సైదులు ప్రమీల గత కొంతకాలం క్రితం చనిపోయారు. అనాథ అయిన మహేష్ బాబుకి గ్రామంలోని యువత జీడిమెట్ల రవి , భార్గవ్ సైదులు ఇద్దరూ వాట్సాప్ ద్వారా మహేష్ బాబు స్థితిగతులను తెలియపరచి వారి ఫోన్ పే గూగుల్ పే ద్వారా 34 వేల రూపాయలను దాతల సహకారం ద్వారా సమకూర్చారు. అట్టి మొత్తం డబ్బును గ్రామ పెద్దల సమక్షంలో శుక్రవారం అతనికి అందజేయడం జరిగింది. మహేష్ బాబు టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల హాస్టల్ మిర్యాలగూడలో ఇంటర్ మీడియట్ ఎం.పీ.సీ ఫస్ట్ ఇయర్ లో 447/470 మార్కులతో పాసయ్యాడు. అతనికి ప్రస్తుత విద్యా పరమైన అవసరాల మేరకు ఈ డబ్బుని అందించడం జరిగింది. ఈ సందర్భంగా భార్గవ్ సైదులు జీడిమెట్ల రవి లు మాట్లాడుతూ... మహేష్ బాబుకు ఆర్థికంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో నందమూరి బాబురావు , వల్లంచట్ల మట్టపల్లి రావు , ఇంజమూరి వెంకటయ్య , సిద్ధపంగ సైదులు , పెండెం హరిబాబు , అల్వాల శ్రీధర్ , సిద్ధపంగా సైదులు , కోడి పవన్ , వెంకట నర్సు , ఏసు , రాహుల్ , పొలం చెట్ల భుజంగరావు , నందమూరి నరసింహారావు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా రోడ్డు.. పట్టించుకోని అధికారులు

భూదాన్ పోచంపల్లి, మే 02 (ప్రజాజ్యోతి) మండల పరిధిలోని శివారెడ్డి గూడెం గ్రామం నుండి ఇంద్రియాల గ్రామానికి వెళ్లేరోడ్డు చాలా ప్రమాదకరంగా రంధ్రం పడి ఉంది. ఈ సందర్భంగా శుక్రవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రమాదకరంగా ఉన్నటువంటి గుంతను సందర్శించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం ఇరు గ్రామాల ప్రజలు ఆ దారి వెంట ప్రయాణం కొనసాగిస్తుంటారు. గుంత ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు చూచి చూడనట్టు వదిలేసారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతను వెంటనే రోడ్డు మరమ్మత్తులను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి వారాల మల్లారెడ్డి నాయకులు వీరారెడ్డి వెంకటేశం లక్ష్మీ నరసింహారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



## అందాల పోటీలతో మహిళలను అవమానించవద్దు ద పీ ఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ సీత

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న రాచకొండ సీత

ఆలేరు, మే 2(ప్రజా జ్యోతి): మహిళల అందాల పోటీల ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడం




సిగ్గుచేటుగా పరిగణించాల్సిన పని అని ప్రగతిశీల మహిళా సంఘం (పీ ఓ డబ్ల్యూ) రాష్ట్ర కార్యదర్శి ఆర్. సీత విమర్శించారు. మహిళలను దేవతలుగా భావించాల్సిన సమాజంలో, వారిని బజారులో ఉంచి పోటీలు నిర్వహించడం అవమానకరమని అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు పీ ఓ డబ్ల్యూ జిల్లా, రాష్ట్ర నాయకత్వం నల్ల జెండాలతో నిరసన తెలిపింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్. సీత, మహిళలు అంటే మన అమ్మలు, మన బంధువులు, మన సమాజం. అలాంటి మహిళల అందాలను వీధుల్లో పోటీల పేరుతో ప్రదర్శించడం, మన ఇంటి పరువును బజారుకు తీసుకెళ్లడమే అని తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించనున్న ప్రపంచ మహిళల అందాల పోటీలను తక్షణమే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం మహా లక్ష్మి పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని చెబుతూనే, మరోవైపు మహిళల అశ్లీలత అనిపించే కార్యక్రమాలకు అనుమతి ఇవ్వడాన్ని ప్రశ్నించారు. ఇది రాకెట్ యుగం, స్వతంత్ర దేశమంటూ గొప్పలు చెప్పుకుంటూ ఉండే సమాజానికి ఇది తగదని, మహిళలను అవమానించే చర్యలను తక్షణమే నిలిపివేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ పోటీల రద్దుకు పీ ఓ డబ్ల్యూ, ప్రజాసంఘాలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి బేజాడి కుమార్, ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీను, గడ్డం లక్ష్మి, ముత్తమ్మ, కొమ్మిడి లత, పంజాల మురళి, ఇక్కిరి సంపత్, చింతకింది సిద్దులు, చిట్టిమల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా “పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం” ప్రారంభం

**బ్యాంకుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**బ్యాంక్ సేవలు అమోఘం**

**ఎంపీ చామలా కిరణ్ కుమార్ రెడ్డి**

**తెలంగాణలోని అన్ని జిల్లాలకు బ్యాంకు సేవలు విస్తరించాలి**

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భూదాన్ పోచంపల్లి, మే 02 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలో పోచంపల్లి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కేంద్ర కార్యాలయాన్ని శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మరియు టెక్స్టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశం బ్యాంకు చైర్మన్ తడక రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆర్డీవో శేఖర్ రెడ్డి హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ సెక్రటరీ శైలజ రామయ్య మదన గోపల స్వామి తెలంగాణ రాష్ట్ర కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాఫ్ కప్ డైరెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ తడక రమేష్ సీఈవో సీత శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకు సాధించిన ప్రగతి అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున బ్యాంకుకు పూర్తి











సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బ్యాంక్ ఇంకా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అలాగే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంక్ దినదినం అభివృద్ధి చెందుతూ తెలంగాణలోని అన్ని జిల్లాలకు బ్యాంకు సేవలు విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఎంపీ చామలా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖాతాదారుల నమ్మకంతో బ్యాంక్ సేవలు అమోఘం అన్నారు. అనంతరం మంత్రికి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం ఏలే హరి శంకర్ సురేపల్లి రమేష్ రాపోలు వేణు గుండు కావ్యమధు కర్నాటి భార్గవి కొండమడుగు ఎల్లస్వామి బిట్టు భాస్కర్ మక్తాల నరసింహ స్థానిక సంస్థల ప్రతినిధులు వివిధ శాఖల మేనేజర్లు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి



చిన్నకోడూర్ , మే2(ప్రజాజ్యోతి): మండల పరిధి ఆయా గ్రామాలలో ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు ఉచిత విద్య అందించడం జరుగుతుందన్నారు. నూతన విద్యాసంవత్సరం అడ్మిషన్లు జరుగుచున్నవని సూచించారు. అంగన్వాడి నుండి, పైతరగతి ఉత్తీ ర్ణత సాధించిన విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలోని చదువుకోవాలి. విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్. ఎస్ .యు. ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. అజ్మత్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ విద్య లభిస్తుందని తెలిపారు. విద్యార్థులకు సబ్జె క్టుల వారీగా ఇంగ్లీష్, తెలుగుబోధన ఉంటుందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమై న బోధనతో బాటు ఫీజుల్లే కుండా మంచి విద్యను అందజేయడం జరుగుతుందన్నారు. అన్ని సదుపాయాలతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, భోజనం, డ్రెస్సులు అందించడం జరుగుతుందన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా

జగదేవపూర్, మే 02(ప్రజాజ్యోతి): సీఎంఆర్ఎఫ్ తో పేదలకు భరోసా కలుగుతుందని మాజీ గజ్వేల్ ఏఎంసి వైస్ ఛైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. తీగుల్ గ్రామానికి చెందిన మ్యాకల రాకేష్ ఇటీవల



హాస్పిటల్ లో వైద్యం చేయించుకున్నారు. సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా వారికి మాజీ సీఎం స్థానిక శాసన సభ్యులు కేసీఆర్ గారి చొరవత శుక్రవారం బాధిత కుటుంబానికి చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి కామల్ల భూమయ్య బట్టు ఎల్లారెడ్డి ఉప్పల అశోక్ బొక్కల మల్లేశం పాల్గొన్నారు.

## ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వడగాలులతో ఇబ్బందులపై అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- వేసవికాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

మెదక్ (ప్రజాజ్యోతి) , 02 మే: ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. శు



క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు .ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మద్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేయాలని ఆదేశించారు. ఎండాకా లంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్వి చక్రవాహానాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చన్నారు. చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని, అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో భావన రుషి జయంతి

జహీరాబాద్, మే 02( ప్రజా జ్యోతి న్యూస్) శుక్రవారం భావన ఋషిజయంతి సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ మందిరం నందు శ్రీ వేణుభట్ పంతులుగారి ఆధ్వర్యంలో దండి విట్టల్ దంపతులచే రుద్రాభిషేకము నిర్వహించినారు. వైశాఖ శుద్ధ పంచమి నాడు భక్త మార్కండేయులు ధూమ్రావతి దంపతులు యజ్ఞము చేయుచుండగా ఆ యజ్ఞమునందు భావనాముని ఐదు మంత్రములచే హొమ



కు %శీ%డంబున జన్మించెను. కనుక పంచవటియను నామమున ముల్లోకముల పేరు నొందేను. ఇదియును గాక వేద పారాయణం చేయుచు జన్మించినందున దేవతలు ఋషులందరును మార్కండేయులు వేద శీర్ష%శీ%డను నామంబు చేసిరి సమస్త వేద విజ్ఞానము తన భావమందు ఉండినందున భావనారాయణయుడనియు పేరిడిరి,మరియు శ్రీమన్నారాయణ ని అంశమున జన్మించిన వాడుగా ఉండి సమస్త విద్యలు తెలిసి సర్వులకు చెప్పువాడుగా ఉండి సప్త ఋషుల ద్వారా తన తండ్రి అయిన మార్కండేయుని ద్వారా విద్యలు విలు విద్యలు, మాయోపాయ మైన విద్యలు బ్రహ్మవిద్యయు కూడా నభ్యసించిన వాడైయుండిభావనారాయణుడనేనామంతో దినదినమున ప్రవర్తన శుక్లపక్ష చంద్రుని దిక్కరించినట్లు భావనారాయణడు 16 సంవత్సరముల వాడై 14 లోకములకు ప్రకాశముగా వెలుగొందిచుండెను ఈశ్వరుని ఆజ్ఞతో సూర్యపుత్రిక యొక్క భద్రావతి తో భావనాముని వివాహము జరిగినది. దేవతల ఆజ్ఞతో అడవులకు భార్య సమేతముగా పులుల మందతో వెళ్ళుచుండగా కాలు వాసురుడను రాక్షసుడు చూసి అడ్డగించారు అప్పుడు భావనముని ఆ రాక్షసునితో యుద్ధము చేసి సంవరించేను.రాక్షసుల సంవాహరము తెలిసి దేవతలు జయ జయ ద్వనులతో బేరి నాదములు చేసి పుష్ప వర్షములు కురిపించిరి ఈ ప్రకారముగా ప్రపంచమునకు ప్రాణముల భయము పోగొట్టి మాన రక్షణ చేసి దేవతలందరితో బిరుదు పొంది ఆనందకరముగా కనకాద్రి పట్టణమున భార్యాభర్తలు అన్యోన్యంగా సంసారం చేయుచుండిరీ. సంసారము చేయుచుండగా కొన్ని దినములకు ఏకొత్తర శత పుత్రులు కలిగి కనకాద్రి పట్టణమున ఆనందదాయకముగా మానరక్షణకు వస్త్రములు తయారు చేయుచు సమస్త దేవతలకు ఇచ్చుచుండగా దేవతలందరూ సంతోషించి నారాయణుని హృదయ పద్మము నుండి తంతువులు తీసి శాలువాలు తయారు చేయువారు గాన వీరికి పద్మశాలీయులని నామకరణము చేసిరి. ఈనాటి అభిషేక కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్, సగ్గం విట్టల్, గద్దె వెంకటేశం, కొడపాక నాగరాజు గాజుల రామలింగం కుల బాంధవులు పండాల్ ప్రభు, గడ్డం గోపాల్, ఎల్గొండ వెంకటేశం, నీలి రాజేష్ తదితరులుపాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

# గుర్తుకొస్తున్నాయి.. బాల్యపు రోజులు

- పదిహేనేళ్ల తర్వాత చదువులమ్మ ఒడికి
- మధుర స్మృతులను నెమరువేసుకున్న పూర్వ విద్యార్థులు
- 'శ్రీరాములపల్లి'లో అ'పూర్వ' సమ్మేళనం
- గురువులకు ఘన సన్మానం

వారంతా బాల్యమిత్రులు. ఒకేచోట చదువుకున్నారు. 2009-2010లో పదో తరగతి పూర్తయ్యాక ఎవరిదారిలో వారు వెళ్లారు.. కొందరు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొందరు వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా 15ఏళ్ల తర్వాత మళ్లీ చదువులమ్మ ఒడిలో కలుసుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి చిలిపి, అల్లరిచేష్టలు, మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. వారు చదువుకున్న తరగతి గదుల్లో కూర్చొని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. బాల్యమే బాగుండూ.. అంటూ చర్చించుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు. రోజంతా ఉల్లాసంగా గడిపారు. ఈ అపురూపమైన ఘట్టానికి సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని జెడ్పీఎస్ఎస్ శ్రీరాములపల్లి వేదికైంది. స్నేహితులు ఒకరినొకరు ఏం చేస్తున్నారు.. ఎక్కడ ఉంటున్నారు.. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను సెల్‌ఫోన్లు, కెమెరాల్లో బంధిస్తూ సెల్ఫీలు దిగారు.

### చదువులమ్మ ఒడికి..

గురువులను గుర్తుంచుకొని వారిని పలకరించారు. తమకు చదువులు చెప్పిన గురువు లను శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహూకరించారు. చదువు చెప్పిన ప్రధానోపాధ్యాయుడు రాంరెడ్డితో పాటు హిందీ టీచర్ ఖలేష్, ఇంగ్లీష్ టీచర్ సత్యం, మాథ్స్ టీచర్స్ ప్రకాష్, సురేందర్ పాటు మరో 10 మంది గురువులను సత్కరించారు. పాదాభివందనం చేస్తూ ఆశీర్వచనాలు పొందారు. ఈ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు వివిధ హోదాల్లో ఉన్నారు. కొంత మంది టీచర్లు, తదితర వృత్తుల్లో కొనసాగుతున్నారు. బిజీ లైఫ్ గడుపుతున్నప్పటికీ చిన్ననాటి స్నేహితులను కలుసుకుందామనే ఆలోచనతో గత రెండు నెలలుగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం కోసం ప్రణాళిక సిద్ధం చేశారు. ఫోన్ నంబర్లను సేకరించారు. ప్రతిఒక్కరికి ఫోన్ చేసి తప్పనిసరిగా



రావాలంటూ ఆప్యాయంగా ఆహ్వానించారు. 60మంది పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి రావడంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది.

కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు రాజమౌళి, మంజుల, శంకర్, హిందీ టీచర్ మురళి, సైన్స్ టీచర్ రమాదేవి, ధర్మల్ పాల్గొనగా, విద్యార్థులు వెల్ది స్రవంతి, లక్కిడి రమ్య, ఠాకూర్ స్రవంతి, మంద మంజుల, తాళ్లపల్లి మౌనిక, పులి భాగ్యలక్ష్మి, బైరి స్వప్న, గవ్వ హరీష, నాంపెల్లి లావణ్య, అపర్ణ, వి.రవలి, తాళ్లపల్లి కల్పన, ముంజ మౌనిక, వడ్డెపల్లి మమత, చిట్యాల మహేశ్వరి, పి.జో్యత్స్న, కే.సంధ్యారాణి, వడ్డెపల్లి రజిని, బుర్ర శ్వేత, ఏనుగుల మానస, అందె రాకేశ్, జాగిరి శ్రీను, కొమ్మిడి హరీశ్, నిమ్మకంటి దీపక్, బోయిని విష్ణువర్మ, బోయిని రత్నాకర్, సుదగోని ప్రశాంత్, కోనేటి సతీష్, సుంకె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృప ఫార్మా కళాశాల వార్షికోత్సవం

ప్రజా జ్యోతి, కొండపాక : విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని, సమయ పాలన పాటించినప్పుడే పోటీ ప్రపంచంలో విజేతలుగా నిలుస్తారని, ప్రపంచంలో అన్నిటికన్నా విలువైనది సమయం మాత్రమేనని సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపరిండెంట్ శాంతి









తెలిపారు.

కొండపాక మండలం వెలికట్ట శ్రీ కృప ఇన్సిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాలలో శుక్రవారం జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నేటి తరం యువత మొబైల్ ఫోన్లు వాడుతూ తమ లక్ష్యాలను మర్చిపోయి చెడు వ్యసనాలకు బానిసలుగా మారిపోతున్నారని.. మందు, సిగరెట్ లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి పట్టుదలతో కృషి చేస్తేనే విద్యార్థులు భవిష్యత్తులో అనుకున్న విజయం సాధించగలరని తెలిపారు. విద్యార్థులు ఓపిక, ప్రశాంతత లేకపోవడంతో నిరాశ నిస్పృహలకు లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ.. శ్రీ కృప ఫార్మా కళాశాల రాష్ట్రంలోని ఒక గొప్ప గుర్తింపును సాధించేలా ముందుకు సాగుతుందని, ఫార్మసీ రంగంపై విద్యార్థులకు అవగాహన కోసం ప్రత్యేక సెమినార్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్ మాట్లాడుతూ... 2008లో కళాశాల మొదటి బ్యాచ్ పూర్తయిందని ఇప్పటికీ 17 బ్యాచ్లు విజయవంతంగా తమ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకున్నాయని నిపుణులైన అధ్యాపకులు విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. అధునాతన ల్యాబ్ లను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఫార్మా రంగం పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ మామిడాల శ్రీనివాస్, శశిధర్ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ గణేష్, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదిశంకరాచార్య జయంతి

### కొనసాగుతున్న రుద్ర యజ్ఞం

జహీరాబాద్, మే 02( ప్రజా జ్యోతి న్యూస్): ఝరాసంగం జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న బర్దిపూర్ శ్రీ





దత్తగిరి మహారాజ్ క్షేత్రంలో శుక్రవారం వైశాఖ శుద్ధ పంచమి సందర్భంగా ఆదిశంకరా చార్యుల వారి జయంతోత్సవాలు వైభవంగా నిర్వహించారు. వేద పాఠశాల విద్యార్థులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ముఖ్య అతిథిగా మహా మందలేశ్వర్, దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి సిద్దేశ్వరానందగిరి మహారాజ్, రాష్ట్ర సామాజిక సమరసత కన్వీనర్ అప్పల ప్రసాద్, హాజరై విద్యార్థులకు శంకరాచార్యుల బోధనలు, ఆయన చేసిన కార్యక్రమాల వివరాలను విద్యార్థులకు, భక్తులకు తెలియ జేశారు. అంతకుముందు లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న రుద్రమహాయజ్ఞం భక్తిశ్రద్ధలతో పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందిని గిరి మాత, అన్నపూర్ణ మాత, అర్చకులు శ్రీపాద స్వామి, కోటా శ్రీనివాస్, అనిత, పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

## కులగణనతో అర్హులకు సంక్షేమ పథకాలు

కొల్చారం (ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఘనపూర్ హరీష్ ఆధ్వర్యంలో కేంద్ర క్యాబినెట్ తీసుకున్న కులగణన తో పాటు జనగణను చెప్పాడుతు నందున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి మండల బిజెపి అధ్యక్షులు ఘనపూర్ హరీష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల పాలనలో ఏనాడు కాంగ్రెస్ దేశంలో ఏ విధమైన కులగణన చేపట్టలేదు బడుగు బలహీన వర్గాల బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు ఈ కుల గణన ద్వారా నిజమైన సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పల్లె రవికాంత్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పూల్ సింగ్ , మాందాపూర్ బూత్ అధ్యక్షులు తలారి శేఖర్ , రంగంపేట బూత్ అధ్యక్షులు పోచేందర్, గంగరాజు, సంగయ్యపేట బూత్ అధ్యక్షులు ఆంజనేయులు, మదన్ , చిలిపిచెడు మండల నాయకులు దశరథ్ తదితరులు పాల్గొన్నారు.


# అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి

### మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

మెదక్ (ప్రజాజ్యోతి ): భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఏ.ఎస్పీ మహేందర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పొజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు



లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే



అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలని అన్నారు. పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు,, హౌసింగ్ పీడీ , మాణిక్యం, డిపిఓ యాదయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలేర్: 'ఉపాధి హామీ పనులు వినియోగించుకోవాలి'

### ఎం.పి.డి.ఓ..రమేశ్ బాబు



**కల్ ర్. మే 2 ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని కల్ ర్ మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం కింద పనులను నిర్వాహన. పనులను సద్వినియోగం చేసుకోవాలని కలేర్ ఎంపీడీవో రమేశ బా బు జాతీయ ఉపాధి హామీ కూలీలను కోరారు. శుక్రవారం కలేర్ మండలంలో ఉపాధి హామీ ద్వారా నీటి గుంతలు తవ్వకం పనులను పరిశీలించారు. పని ప్రదేశంలో పనులు చేసే విధానం, కొలతల గురించి కూలీలకు అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో జాతి ఉపాధి హామీ కూలీలు అన్ని సౌకర్యాలు గురించి కూడా అడిగి తెలుసుకుందాం ఎవరికీ ఆరోగ్యానికి మన సమస్యలు ఉంటే మెనూ వెంటనే క్షేత్రస్థాయి సిబ్బందికి తెలపగలరని తెలియజే శారు. క్షేత్ర సహాయకుడు గుమ్మడి రఘువీర్మరియు సిబ్బంది కూలీలు ఉన్నారు.

## విద్యార్థుల్లో జోష్ నింపిన ఫుల్ రిజల్ట్

- అత్యుత్తమ ఫలితాలకు కేరఫ్ శ్రీ చైతన్య విద్యాసంస్థ
- విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పిన పాఠశాల యాజమాన్యం



**తాండూర్ మే 2 ప్రజా జ్యోతి :** విద్యాశాఖ విడుదల చేసిన పది పరీక్ష ఫలితాలలో తాండూరు శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించడంతో విద్యార్థుల్లో మరింత జోష్ నింపిందనే చెప్పాలి. పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మదార్ తెలిపిన వివరాల ప్రకారం 2024 -25 విద్యా సంవత్సరంలో 71 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగ 71మంది విద్యార్థులు కూడా ఉత్తమ ఫలితాలు సొంతం చేసుకు న్నట్లు చెప్పారు. అందులో నిహారిక అనే విద్యార్థిని 600 మార్కులకు గాను578 మార్కులు సాధించి టాపర్గా నిలిచింది అన్నారు. కే అద్వైత రెడ్డి 568 మార్కులు, అక్షయ 566 మార్కులు, ఆర్ వైభవి 566 మార్కులు సాధించారని చెప్పారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల విద్యా ర్థులను శ్రీ చైతన్య సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజియం వెంకట్, స్టేట్ అకాడమీక్ కో ఆర్డినేటర్ సురేష్, జోనల్ ఆకాడిమిక్ కో ఆర్డినేటర్ వీర స్వామి,డీ న్ విజయ్ పలువురు పాధ్యాయులు అభి నందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మదార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఒకే రకమైన పరిశీలన కలిగిన విద్యాబోధన చేయడంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రత్యేక ప్రణాళిక కలిగి ఉంటుందని పేర్కొన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఎంతోకాలం తర్వాత కూడా ఆ పాఠశాలను మరిచిపోని సంఘ టనలు ఎన్నో విన్నామని గుర్తు చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని 100 శాతం విద్యార్థులు పది ఫలితాలలో ఉత్తీర్ణత సాధించడంలో ఇదో మరుపురాని ఘటనగా గుర్తుంటుందన్నారు. తిరుగులేని ఫలితాలు సొంతం చేసుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేశామని ధీమా వ్యక్తం చేశారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి - సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్




**బషీరాబాద్ మే 02 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కే నరేష్ తండ్రి కోపూరు ఎల్లప్ప అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర శాసన మండల చీఫ్ వీప్ పట్నం మహేందర్రెడ్డి సీనియర్ నాయకులు కర్ణం పురుషోత్తం రావు తో కలిసి నరేష్ కుటుంబాన్ని పరామర్శించారు వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి మరియు పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, పి సాయి రెడ్డి, సురేష్ గౌడ్, కే జగదీష్, వడ్ల శామప్ప, ఎల్లప్ప, వై బాబులు పరామర్శించారు. డైరెక్టర్ నరేష్ ను కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.

## రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుంది




**మోమిన్ పేట్ మే 2 (ప్రజా జ్యోతి) :** మర్పల్లిమార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డ పేర్కొన్నారు. మోమిన్ పేట్. భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం నాడు మోమిన్ పేట్ మండలం కేసారం గ్రామంలో జై బాపు ..జై భీమ్.. జై సంవిధాన్ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అనంతరం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..రాజ్యాంగంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్ సిరాజుద్దీన్ సుభాష్ మహంత్ స్వామి చంద్రయ్య ఆనందం నందు లాయక్ అలీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## 126 డివిజన్ అధ్యక్షులు గణేష్ పుట్టిన రోజు సందర్బంగా శుభాకాంక్షలు

### తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ మే 2(ప్రజా జ్యోతి) :** 126 డివిజన్ జగద్గిరిగుట్ట అధ్యక్షులు గణేష్ పుట్టిన రోజు సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంతన్న శాల్వా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, న్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, రవీందర్ , మల్లికార్జున్, ప్రవీణ్(లడ్డు), స్వాతి మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాత ఇన్స్పెక్టర్‌కు ఘనంగా వీడ్కోలు.. బాధ్యతలు స్వీకరించిన కొత్త సారు

- బోయినపల్లి సిఐగా తిరుపతిరాజు బాధ్యతల స్వీకరణ
- బదిలీ పై వెళ్లిన లక్ష్మీనారాయణ రెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికి సిబంది



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ మే 2 (ప్రజా జ్యోతి) :** బోయినపల్లి సిఐగా తిరుపతి రాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బోయినపల్లి పోలీస్ స్టేషన్ నుండి బదిలీ అయిన ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి నుండి తిరుపతి రాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న %ఖిరి% సర్దార్ నాయక్, %రీరి% లు శివశంకర్ నాగేంద్రబాబు, లు నూతన సిఐ కి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల అదుపునకై కృషి చేస్తానన్నారు. అన్నివర్గాల ప్రజలు, నాయకులు, వ్యాపారస్తులతో కలిసి ఈ ప్రాంతంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, గొడవలు జరగకుండా శాంతి భద్రతలు నెలకొల్పడానికి కృషి చేస్తామని తెలిపారు. కాగా 2002 బ్యాచ్‌కి చెందిన ఆయన గతంలో ఇన్స్పెక్టర్గా నర్సాపూర్, జోగిపేట, ధరూర్ సర్కిల్ లలో, అదేవిదంగా వికారాబాద్, మెదక్ స్పెషల్ బ్రాంచ్, అంతేకాకుండా అవినీతి నిరోధక శాఖలలో ఆయన పని చేశారు. ఆయన పని చేసిన చోటల్లా ప్రజల్లో అధికారుల్లో నాయకుల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. తనదైన శైలిలో నేరాలు అదుపు, రౌడీమూకల పట్ల కఠినంగా వ్యవహరిస్తు ప్రజల శాంతి భద్రతలను కాపాడడంలో అకుంఠిత దీక్షతో ఆయన పనిచేసారు.

**బదిలీపై వెళ్లిన లక్ష్మీనారాయణ రెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికి సిబంది..:** బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిరవహిస్తు స్థానిక



ప్రజలకు నాయకులు పోలీస్ స్టేషన్ లో విధులు నిరవహిస్తున్న తోటి ఉద్యోగుల తో ఎంతో ఫ్రెండ్లీ గ వుంటూ విధులు నిర్వహించిన ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి బదిలీ అయిన సందర్భంగా పోలిసు సిబంది స్థానికులు ఘనంగా వీడ్కోలు పలికారు. తాను పోలీస్ స్టేషన్ నుడి వెలికిపోతున్న సందర్భం లో తోటి సిబంది అయన పైన పులా వర్షం కురిపించి వారికీ వున్నా అభిమానినని చాటుకుండగా కొంతంది సిబ్బంది భావోద్రేకానికి భావోద్వేగానికి గురయ్యారు. అంతేకాకుండా క్రీడాకారులు స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు శ్రేయోభిలాషులు ఉపాధ్యాయులు అందురూ కలిసి అతను చేసిన సేవలను కొనియాడి అయన అందించిన ప్రోత్సాహాన్ని పంచుకున్నారు.

## సోలార్ ప్లాంట్‌లో ఉద్యోగి ఆత్మహత్య

- మృతిపై పలు అనుమానాలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు
- దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించిన ఎస్సై శ్రీధర్ రెడ్డి




**తాండూర్ మే 2ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని ఇందుర్ సోలార్ పవర్ పాయింట్ లో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు పెద్దేముల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి గత ఏడుసంవత్సరాలుగా ఇందూర్ గ్రామ సమీపంలోని సోలార్ పవర్ ప్లాంట్ లో ఉద్యోగం చేస్తున్నట్లు చెప్పారు. మృతుడు రాజశేఖర్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఏమనగా తన పెద్ద కుమారుడు రాజశేఖర్ రెడ్డి భార్య విశాల, తన ఇద్దరు పిల్లలతో కలిసి బాగానే ఉంటున్నారని చెప్పారు. ఇదే క్రమంలో రాత్రి షిఫ్ట్ ఉందంటూ గురువారం రోజు ఇంట్లో కుటుంబ సభ్యులకు తెలిపి సోలార్ పవర్ ప్లాంట్‌కు విధులు నిర్వహించడం కోసం వెళ్లినట్లు చెప్పారు.

అంతలోనే ఏమైందో తెలియదు కానీ తెల్లారేసరికి శవమై కనిపించాడని కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న పెద్దేముల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం తాండూరు ప్రభుత్వ ఆసుపత్రి లోని మర్చురికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. ఇదిలా ఉండగా రాజశేఖర్ రెడ్డి మృతిపై కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు కూడ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## నష్టపోయిన ప్రతి గింజకు నష్టపరిహారం..!

- ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం ఇస్తాం
- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- హుటాహుటిన వడగండ్లకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే
- ఫరూక్ నగర్ మండలంలో దెబ్బతిన్న పంటల సందర్శన
- నష్టపోయిన రైతుల జాబితాను సిద్ధం చేయాలని వ్యవసాయ అధికారులకు ఎమ్మెల్యే శంకర్ ఆదేశాలు
- చిల్కమర్రిలో రైతులు బరిగేల యాదయ్య, వెంకట్ రెడ్డిలను పరామర్శించిన ఎమ్మెల్యే



**నందిగామ, మే 02(ప్రజాజ్యోతి) :** అకాల వర్షంతో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షానికి ఫరూక్ నగర్ మండలంలోని అనేక గ్రామాల్లో వరి పంటలు దెబ్బతిన్నాయి. ఈ సమాచారాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హుటాహుటిన శుక్రవారం ఉదయమే నష్టపోయిన పంటలను పరిశీలించారు.

ఫరూఖ్ నగర్ మండలం చిల్కమరి గ్రామంలో గత రాత్రి వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా చిలకమర్రిలో రైతులు బడికెల యాదయ్య, వెంకట్ రెడ్డి, చిలకమర్రి రవీందర్ రెడ్డిలను తదితరులను కలిసి పంట నష్టానికి గల కారణాలను రైతుల నుండి అడిగి తెలుసుకు న్నారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంట నష్టాన్ని అంచనా వేయాలని వ్యవసాయ శాఖ ఏడి రాజారత్నం, ఏఈ నిశాంత్ కుమార్ తదితరులను ఆదేశించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆరుగాలం కష్టించి రైతు సాగు చేసి, పండించిన పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం వడగండ్ల వాన వలన రైతులు నష్టపోయి బాధపడుతున్నారని, నష్టపోయిన ప్రతి గింజకు నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు కారణంగా పంటలు నష్టపోవడం జరిగిందని ఇలాంటి సమయంలో రైతాంగాన్ని మానవత దృక్పథం కోణంలో ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, నేతలు అగ్గనూర్ బస్వం, రాజేందర్ రెడ్డి, ఇబ్రహీం, శ్రీశైలం గౌడ్, రాయికల్ శ్రీనివాస్, నవీన్, అందే మోహన్ ముదిరాజ్,రవీందర్ రెడ్డి, నర్సింమా రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తా

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లిశంకర్




**నందిగామ, మే 02 (ప్రజాజ్యోతి) :** షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు హాజీపల్లి రోడ్డులో 10లక్షల మున్సిపల్ సాధారణ నిధులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను, 22 వార్డులో 10లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన్న షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, విశ్వం, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,మాజీ కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి,సరితా యాదగిరి యాదవ్, 9 వార్డు ఇంచార్జి మాధువలు యాదవ్, నేతలు అగ్గనూర్ బస్వ%ళి%,ఇబ్రహీం,శ్రీశైలం గౌడ్, అందే మోహన్ ముదిరాజ్, రాజేందర్ రెడ్డి, ముబారక్ అలీ ఖాన్, సుదర్శన్, మల్లేష్,,సందీప్ గౌడ్, మన్నే రవి, వాసు,రాజేష్ గౌడ్, ప్రదీప్,సుధాకర్ రెడ్డి,శ్రీధర్, అర్జున్, శివ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌళిక వసతులు కల్పించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది

### : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మే 2(ప్రజా జ్యోతి) :** చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్, డి. పోచంపల్లి, బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వసతులైన నీరు, భూగర్భ డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. వేసవికాలంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మంచినీరు సరఫరా సరిగా లేదని దీంతో మంచినీరు లేక వద్ద గొంతెండుతోందని అన్నారు. విద్యా సంవత్సరం మధ్యలో ఉండడంతో నగరంలోని వివిధ ప్రాంతాలలో ఉంటున్న వారు మెల్ల మెల్లగా కొందరు కొందరుగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి మారుతున్నారని, మరోపక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతులు కల్పించలేక ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఇళ్లలోని లబ్ధిదారులకు నోటీసులు జారీ చేస్తూ వేధిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రతి పేదవారు ఆత్మగౌరవంగా బ్రతకాలనే ఆలోచనతో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ సముదా యాల వద్ద మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, డిమాండ్ కు తగ్గ మంచినీటి సరఫరా లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించాల్సిన ప్రభుత్వం నోటీసులు జారీ చేస్తూ ఇబ్బందుల గురి చేస్తున్నారన్నారు. అనంతరం మౌలిక వసతుల కల్పనపై అధికారులతో ఫోన్ లో మాట్లాడిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో గుండెపోటుతో వ్యక్తి మృతి

- రాంచి నుండి శంషాబాద్ విమానాశ్రయం వచ్చిన మృతుడు ఆజాద్
- విమానాశ్రయంలోని అరైవల్ వద్ద కుప్పకూలిన వ్యక్తి ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి




**రాజేంద్రనగర్, మే 02 (ప్రజా జ్యోతి) :** రాంచి నుండి వచ్చిన వ్యక్తి విమానాశ్రయంలోని అరైలో ఒక్కసారిగా కుప్పకూలి గుండెపోటుతో మృతి చెందిన ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. శంషాబాద్ ఎయిర్పోర్ట్ ఔట్ పోస్ట్ సిఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఆజాద్ అతని కూతురు టాలెట్ నస్తిన్ కర్ణాటక రాష్ట్రంలోని షాహిన్ యూనివర్సిటీ బీదర్లో ఇంటర్ సెకండియర్ చదువుతుంది అయితే గురువారం రాత్రి కూతురును షాహిన్ యూనివర్సిటీ కి పంపించేందుకు రాంచి నుండి ఇండిగో (6%జా%-191) విమానంలో బయలుదేరి అర్ధరాత్రి శంషాబాద్ విమానాశ్రయంలో దిగారు. విమానాశ్రయంలోని అరైవైల్ లోని గేట్ నెంబర్ 2 దగ్గరికి రాగానే మృతుడు ఆజాద్ (47) ఒక్కసారిగా గుండెపోటు వచ్చి కుప్పకూలి కింద పడిపోయాడు గమనించిన అక్కడ ఉన్న వ్యక్తులు కింద పడ్డ ఆజాద్ కు సిపిఆర్ చేసిన ఫలితం లేకపోవడంతో విమానాశ్రయంలోని అపోలో ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆజాద్ మరణించారని డాక్టర్లు చెప్పడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డా.పెరియా గజేందర్ బాబు పదవి విరమణ ఆత్మీయ అభినందన సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మే 2(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ చిత్తరమ్మ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన డా. పెరియా గజేందర్ బాబు పదవి విరమణ ఆత్మీయ అభినందన సభలో జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం డా. పెరియా గజేందర్ బాబు దంపతులను పుదీనామాల,శాలువాతో సత్కరించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. 1985 లో గజేందర్ బాబు గాజులరామారం ట్విట్టర్ గా ఉద్యోగం పొంది.. దాదాపు 30 సంవత్సరాలు తన సేవలను నియోజకవర్గ ప్రజలకు అందించారాని గుర్తు చేశారు..నాలుగు సంవత్సరాలు ఇంటలిజెన్స్ లో పనిచేసారు ఆయా వృత్తులల్లో తను నిజాయితీగా పని చేసారన్నారు..ప్రస్తుతం ఎస్ఎస్ గా పదవి విరమణ స్వీకరిస్తూ కూడ పేద,మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు కృషి చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసి సహా ఉద్యోగులు,బంధు మిత్రులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రతా వార్షికోత్సవాలు : సూపరిండెంటింగ్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
స్థానిక నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఖమ్మం సర్కిల్ పరిధిలో ఈ నెల 1 నుండి 7 వరకు విద్యుత్ భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఖమ్మం జిల్లా సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు . విద్యుత్ ప్రమాదాల నివారణకు పెద్దపీట వేస్తున్నామని, విద్యుత్ వినియోగదారులకు, ముఖ్యంగా రైతులకు అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని చెప్పారు . అందుకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని , కరపత్రాలు పంచుతూ చైతన్యం కల్పిస్తున్నామని వివరించారు . జీరో విద్యుత్ ప్రమాదాల లక్షంగా సర్కిల్ లోని డి.ఈ టెక్నికల్ అధికారులను సేఫ్టీ అధికారులు గా నియమించి విద్యుత్ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని, రైతులు , వినియోగదారులు ఎట్టి పరిస్థితిల్లో సంస్థ చేయవలసిన విద్యుత్ పనులు స్వంతగా చేయకూడదని తెలిపారు.తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు,గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి తెలియచేయగలరని కోరుచున్నామన్నారు . బట్టలు ఆరవేసే జి.ఐ దండెము వైర్ల పై నుండి విద్యుత్ వైర్లు వెల్లడం వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని , తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించ వచ్చన్నారు. అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక విద్యుత్ సరఫరా వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెం లకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.పశువులను మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు , స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు.సెల్ ఫోన్



ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది. ఎండాకాలంలో ఇనుప కూలర్లు వాడే సమయంలో అత్యంత జాగ్రత్త వహించాలని , చిన్న పిల్లలను దగ్గరికి వెళ్లకుండా జాగ్రత్తగా చూడాలని కోరారు . కూలర్ లో వైరింగ్ సరిగ్గా ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని తెలిపారు . . ప్లాస్టిక్ కూలర్లు వాడితే మేలు అని చెప్పారు . ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం. వినియోగదారుల గృహాలలో నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు . ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవసాయ పంపు సెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు మరియు ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు . రైతులు, వినియోగదారులు స్వయంగా తమ సొంత కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, ఇది చాల బాధాకరమని , అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేయించుకోగలరని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యుత్ కంచె ల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి . కావున రైతులు అప్రమతంగా ఉండాలని , ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరుతున్నాము . విద్యుత్ కంచె ఏర్పాటు చేసిన చట్ట రీత్యా నేరం . ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అనధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం,కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం. ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు. విద్యుత్ సిబ్బందికి తెలియచేయగలరు.వ్యవసాయ మోటార్లకు మరియు గృహాలలో అతుకులు (%యిశీఱఅ్‌ం% ) లేని సర్వీసు వైరును మాత్రమే ఉప యోగించండి. రైతుల సమస్యలను విని వారి సమస్యలను పరిష్కరించడానికి "విద్యుత్ అధికారుల పోలం బాట " కార్యక్రమాన్నికూడా చేపడుతున్నామని ఈ కార్యక్రమం మంచి సత్ఫలితాలు ఇస్తుందని చెప్పారు . ఇందులో వంగిన పోల్ లు , లూజ్ లైన్లు , మధ్య స్థంబాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు . ప్రమాదాల భద్రతా విధానాలతో ఉద్యోగులకు తగు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సిబ్బందికి అన్ని రకాల భద్రత పరికరాలు అనగా హెల్మెట్, గ్లోవ్స్, పోర్టబుల్ ఎర్తింగ్, షార్ట్ , సర్క్యూట్ కిట్లు, సేఫ్టీ షూస్, ఇన్సులేటెడ్ టూల్స్, వోల్టేజ్ డిటెక్టర్ మొదలైనవి అందచేస్తూ , వారికి నియమిత కాల వ్యవధిలో సమీక్షలు నిర్వహిస్తూన్నామని తెలిపారు . విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు ఉద్యోగులందరి సమిష్టి కృషి అవసరమని, ప్రమాదాలను సమర్ధవంతంగా తగ్గించడానికి అన్ని అంశాలలో భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని , నిరంతర శిక్షణ , భద్రతా పద్ధతులను బలోపేతం చేయడం వలన భద్రతా ప్రమాణాలను పెంచగలుగుతున్నామని తెలిపారు ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీనంబర్ కు సంప్రదించాలని కోరారు.

# ఎన్ టి ఏ నీట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

## పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వెల్లడి

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:
స్థానిక మే 4 వ తేదిన ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించే ఎన్ టి ఏ - నీట్ (%ఖ+%) -2025 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మువివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్ టి ఏ నీట్ (యుజి) పరీక్ష కేంద్రాలు స్థానిక ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల, ఎన్టీఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం.ప్రభుత్వం హై స్కూల్, శాంతి నగర్, చర్చి కంపౌండ్, మిషన్ హాస్పిటల్ సమీపంలో, ఖమ్మం. ప్రభుత్వ హై స్కూల్, ఎన్ఎస్పి కాలనీ, ఎన్ఎస్టి రోడ్, నిర్మల్ హృదయ్ స్కూల్ సమీపంలో, ఖమ్మం,ప్రభుత్వం మహిళ డిగ్రీ కాలేజ్, రాధాకృష్ణ బ్లాక్, రైల్వే స్టేషన్, ఖమ్మం యూనివర్శిటీ పిజి కాలేజ్ ఫర్ ఉమెన్, ఎన్టిఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం. కేంద్రీయ విద్యాలయం, కరుణగిరి సమీపంలో, పోలేపల్లి, ఖమ్మం రూరల్ తెలియజేశారు.



# వడదెబ్బతో వ్యక్తి మృతి

పెనుబల్లి, మే 02 (ప్రజాజ్యోతి):
పెనుబల్లి మండల పరిధిలోని రామచంద్రారావుబంజర గ్రామానికి చెందిన మరకాల శ్రీను(తండ్రి రాఘవులు) వయస్సు 55 గల వ్యక్తి గురువారం వడదెబ్బకు గురై మృతి చెందాడు. ఏరుగట్ల గ్రామములోని తన పొలం వద్దకు ద్విచక్రవాహనం వెళ్ళి తిరిగి వస్తున్న సమయంలో వడదెబ్బకు గురై అస్వస్థత చెంది మంచం మీద పడుకొనియున్నాడు. ఇది గమనించిన తన చిన్న కుమారుడైన స్వామి వెంటనే 108కి తెలుపగా అంబులెన్సులో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యలు వైద్య పరీక్షలు నిర్వహించి మరకాల శ్రీను వడదెబ్బ వలన చనిపోయినారని తెలియజేశారు.



# రైల్వే స్టేషన్ సమీపంలో నిమ్మరసం మజ్జిగ పంపిణీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక ఖమ్మం రైల్వే స్టేషన్ దగ్గర మదీనా టీ స్టాల్ ఆధ్వర్యంలో మార్చి నెల నుండి మజ్జిగ, నిమ్మరసం పంపిణీ చేయడం జరిగింది. రైల్వే స్టేషన్ కి దూర ప్రాంతం నుండి ప్రయాణం చేస్తూన్న ప్రజలకు ఎండ తీవ్రత ఉండటం వలన ప్రజలు ఆపసోపాలతో




ఉండటం చూసి ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో మదిన టీ స్టాల్ యజమాని షేక్ సలీం భాయ్ ఆధ్వర్యంలో మజ్జిగ నిమ్మరసం పంపిణీ చేయడం జరిగింది. మజ్జిగ నిమ్మరసం సేవించిన ప్రజలు సలీం భాయ్ ని, ప్రజల అభినందించారు. ఈ కార్యక్రమంలో, షేక్ మహబూబ్ ముజాహిద్. రెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం చేసినందుకు అభినందనలు తెలిపిన సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్బాస్ బేగ్.

# లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఇందోజు రమేష్

కల్లూరు మే 02(ప్రజా జ్యోతి): కల్లూరు మండల నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఇందోజు రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనారు.గురువారం కల్లూరు పట్టణంలో ఉన్న





ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన సమావేశం లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ చలువాది నగేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో కల్లూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
అధ్యక్షునిగా ఇందోజు రమేష్,సెక్రటరీ కిన్నెర ఆనందరావు,ట్రెజరర్ దారా శ్రీనివాసరావు,వైస్ ప్రెసిడెంట్ రాయల మురళీధర్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నికైనారు.నూతనంగా ఎన్నికైన మండల కమిటీనీ శాలువాలతో ఘనంగా సన్మానించారు.నూతన కమిటీ సేవా దృక్పథంతో అనేక కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో గంగుల నారాయణరావు,రాయల నాగేశ్వరరావు, చారుగుండ్ల అచ్యుతరావు, గులివెందుల అప్పలనాయుడు,గుర్రం చిన్న శీను,అనుమోలు వెంకటేశ్వరరావు, దారా శ్రీనివాసరావు,పసుమర్తి రాంబాబు,అనుమోలు మురళి, అనుమోలు శ్రీనివాసరావు,మాజీ అధ్యక్షులు కొప్పరపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పాలాభిషేకం

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
గురువారం జిల్లా పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు రాహుల్ గాంధీ ఆలోచన విధానం కాంగ్రెస్ పార్టీ విజంగా పరిగణించే ఈరోజు కేంద్ర ప్రభుత్వ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిత్రపటానికి ఆలోచనను తెలంగాణ రాష్ట్రంలో అమలుపరిచి దేశానికే దిక్సూచిగా మారిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఏదైతే రాహుల్ గాంధీ మాట చెప్పారో దాన్ని మా పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు పరుస్తామని చెప్పారు ఆనాడు భారత్ జోడోయాత్రలో చెప్పడం జరిగింది కానీ ఆనాడు బిజెపి ప్రభుత్వం వాళ్లు చెప్పారు ఇది సాధ్యపడదు ఇది జరగదని చెప్పారు అని రాహుల్ గాంధీ మాత్రం జనగణ కులగణ జరగాల్సిందే అని చెప్పినారు ఒకవేళ మేము అధికారంలోకి రాకపోతే మేము ఏ రాష్ట్రంలోని అయితే అధికారంలో ఉంటాము ఆ రాష్ట్రంలో ఖచ్చితంగా జనగణన కుల గణన చేసి అమలు పరుస్తామని చెప్పినారు ఈనాడు దాన్ని రోల్ మోడల్ గా తీసుకొని ఈనాడు కేంద్ర ప్రభుత్వం జాతీయ జనగణన, కుల గణన చేపట్టినందుకు గర్వపడుతున్న దేశానికి ఏది ప్రజలకు అవసరమో భవిష్యత్తు తరాలకు అవసరముంటదో దాన్ని కనుక్కొని ప్రజలకు అవసరం ఉన్నదో చేయడం కాంగ్రెస్ పార్టీ ధ్యైయని ఈ దేశానికి స్వతంత్రాన్ని గాని ఏంటి లేకపోతే ఈ దేశానికి కావలసిన ప్రాజెక్టులు కట్టించటం గాని భవిష్యత్తులో రైతులందరూ సస్యశ్యామలంగా పంటలు పండించుకోవడానికి నదుల అవసరమని ఆనాడు ప్రాజెక్టులు కట్టించిన అలాగే ఇండస్ట్రీస్ తీసుకొచ్చాం అదే అదే విధంగా తెలంగాణ రాష్ట్రం ప్రజలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఇబ్బందులు పడుతున్నారని నీళ్లు నిధులు నియామకాలు కావాలని అనేక ఉద్యమాలు చేపడుతుంటే వారి ఆలోచన విధానాన్ని పరిగణలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాడు కేంద్ర ప్రభుత్వంలో మేముండే ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఏది చేసినా ఈ దేశానికి ఆదర్శవంతంగా ఇచ్చేది తెచ్చేది కాంగ్రెస్ పార్టీ నేనని ఈ కార్యక్రం తోనే మీ అందరికీ అర్థమయ్యే ఉంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున మేము రాహుల్ గాంధీ ని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాం ఈ



విజయాన్ని వాళ్ళదని చెప్పుకోవడానికి బీజేపీ వాళ్లు సతమతమవుతున్నారు వాళ్లని వాళ్లు సమర్థించుకోలేక ఇది మేమే చేశామని చెప్పుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు వారు ఈ కార్యక్రమం ప్రజల మనసులో ఇరస్థాయిగా నిలుచుకోవాలని రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని ఈనాడు కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకు ఈరోజు కుల గణన చేపట్టాల్సి వచ్చిందని రాహుల్ గాంధీ కి మరొక మారు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.జిల్లాపి సి సి అబ్జర్వర్ వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీకి సేవ చేయాలనే ఆలోచన విధానం ప్రజల అవసరాలు తీర్చడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంటదని కాంగ్రెస్ పార్టీ ఏదైనా చేయగలుగుతది కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని ఈనాడు బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ పార్టీ నిర్ణయాల మీద ఆధారపడి ఉందని ఈ నిర్ణయాన్ని దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని కాంగ్రెస్ పార్టీ విజయంగా రాహుల్ గాంధీ కృషి మరో మారు దేశ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుంది రుజువు అయింది. రాహుల్ గాంధీ పాదయాత్ర అప్పుడు ఏమైతే హామీలు ఇచ్చాడో అవన్నీ ఇప్పటికీ ప్రజల చెవులలో మారుమోగుతున్నారు కులగణన చేపడితేనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉంటుంది రిజర్వేషన్లు గాని ఇంకా ఏదైనా సంక్షేమ పథకాలు గాని లేదా ఈ ప్రజలకు ఏదైతే అవసరమో అది కచ్చితంగా అమలుపరచడానికి కులగణన అనేది చాలా ముఖ్యమైన అంశమని ఇది రాహుల్ గాంధీ ఆనాడే మేము కేంద్రంలో అధికారంలోకి వస్తే అమలు పరుస్తామని మేము కేంద్రంలో అధికారులకు రాలేని పక్షంలో మేము ఏ రాష్ట్రంలో అయితే అధికారంలో ఉంటామో ఆ రాష్ట్రంలోని ఖచ్చితంగా కుల గణన జన గణన చేసి తీరుతామని రాహుల్ గాంధీ చెప్పిన ఆలోచన విధానం ఈనాడు దేశ భవిష్యత్ ఆధారపడి ఉన్నది కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తప్పని పరిస్థితుల్లో తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడదని తెలియజేస్తున్నాను నాడు రాహుల్ గాంధీ ఏదైతే ఈ కుల గణన జన గణన చేయాలన్నారు బిజెపి నాయకత్వం పార్లమెంట్లో గాని బయట గాని ఇది సాధ్యపడదు అని రాహుల్ గాంధీ ని హేళన చేసినారు ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టి రాష్ట్రంలోని రోల్ మోడల్గా నిలిచిందని ఈ విధంగా చేస్తే ప్రజలకు ఉపయోగపడుతుందని అసెంబ్లీలో చట్టం చేసి అమలుపరచిన విధానం ఈనాడు దేశానికే దిక్సూచిగా మారిందని తెలియజేస్తున్నాము ఇప్పటికైనా బీజేపీ నాయకత్వం నాయకులు ప్రజలకు ఏదైతే అవసరమో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పరిపాలన చేయాలని ఇట్లాంటి కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలు మబ్బు పెట్టొద్దని నాడు రాహుల్ గాంధీ ఆలోచన విధానం దేశ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,పాటు జిల్లా పి సి సి అబ్జర్వర్ బత్తిన శ్రీనివాసరావు, రాష్ట్ర జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, జిల్లా ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు హారికా నాయుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్,చామకూరి వెంకటనారాయణ, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ,నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, నరాల నరేష్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్ , జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జ సూర్యనారాయణ, కొంటెముక్కల నాగేశ్వరరావు, కిలారి అనిల్ కుమార్,యాసబోయిన శ్రీశైలం, బండి నాగేశ్వరరావు, పర్వత శ్రీనివాస్, జహీర్ ఆలీ, బెజ్జం గంగాధర్,మహమూద్, షేక్ పాషా, గడ్డికొప్పుల ఆనందరావు, బిక్షపతి రాథోడ్,బచ్చలకూరి నాగరాజు, ముజాహిద్దీన్, గంగరాజు యాదవ్, భూక్యా సురేష్ నాయక్ నగేష్, జాని, ఫరీద్ ఖాద్రి,ఊరుకొండ చంద్రిక,సుగుణ,ప్రతిభారెడ్డి, భవాని, జ్యోతి,బిక్కసాని స్వరూప ,సమీరాతదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వల్లనే దేశ వ్యాప్తంగా కులగణన

## ఇల్లందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్

ఇల్లందు, మే 2, ప్రజాజ్యోతి:
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపి, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వల్లనే కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన చేయడం జరిగిందని పేర్కొన్నారు. అయితే రాష్ట్రంలో జరిగే కులగణన జరగకుండా కొన్ని రాజకీయ పార్టీలు ఎన్ని కుట్రలు పన్నిన కులగణనను పూర్తి చేయడం



కులగణన చేసేందుకు ముందుకు రావడం జరిగిందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, నియోజకవర్గ నాయకుడు మడుగు సాంబమూర్తి లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జగదాంబ సెంటర్ లో ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపి, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో భాగంగా దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 4వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి మతాలు, కులాలు, ప్రాంతాల ప్రజలను కలిసి, ఆయా రాష్ట్రాల సమస్యలపై పాదయాత్రను కొనసాగించడం జరిగిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేస్తే మేలు జరుగుతుందని, దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని తెలిపారన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ సూచనల మేరకు ముఖ్యమంత్రి జరిగిందన్నారు. పార్లమెంట్ లో రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని మాట్లాడడంతో కేంద్ర ప్రభుత్వం అలోచించి కులగణన చేసేందుకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అన్ని వర్గాల సలహాలు, సూచనలు తీసుకోవాలని, రాజకీయాలకు అతీతంగా కులగణనను పూర్తిచేయాలని కోరారు. జమ్మూ కాశ్మీర్ లోని పహెల్గాంలో పర్యాటకులపై జరిపిన దాడులలో ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో మరల ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పులి సైదులు, నియోజకవర్గ నాయకులు భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, శ్రీ హరి హర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందే సదానందం, నాయకులు జాఫర్, సుదర్శన్ కోరి, గౌస్, వార రవి, అజామ్, అంకెపాక నవీన్, సైదా మియా, చెరుకుమల్ల శంకర్, గణేష్, యండి. ఇబ్రహీం, గుండంపల్లి సతీష్, గిరి, మహమూద్, కమల్, రాజేందర్, బాధవత్ సరోజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి ఎఫెక్ట్..

**వృధాగా పోతున్న నీరు కథనంపై స్పందన**

**స్పందించిన మున్సిపల్ అధికారులు**

**ప్రజా జ్యోతి దినపత్రిక కు అభినందనలు తెలియజేస్తున్న పాల్వంచ పట్టణ ప్రజలు**

పాల్వంచ(రూరల్), మే02,ప్రజాజ్యోతి:
అల్లూరి సెంటర్ కేటిపిఎస్, కిన్నెరసాని, పాండురంగాపురం మూడు దారుల ప్రధాన చౌరస్తాలో






ప్రజాజ్యోతి


పాల్వంచ మున్సిపాలిటీలో...

వృధాగా పోతున్న నీరు

పైప్ లైన్ లీకై వృధాగా పోతున్నటువంటి నీటిని చూసి ప్రజాజ్యోతి గత నెల 26 , 28వ తేదీ ప్రజాజ్యోతిలో కథనం ప్రచురించడం వలన అధికారులు స్పందించి జెసిపి పెట్టి నీరు వృధాగా పోకుండా పైప్లైన్ పనులను చేపిస్తున్నారు. ఇలాంటి కథనాలు వేయడం వల్ల త్వరితగతిన అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికై చర్యలు తీసుకున్నారు. పాల్వంచ ప్రజలు ప్రజాజ్యోతి పత్రికను అభినందించారు. ఈ సందర్భంగా పాల్వంచ ప్రజలు మాట్లాడుతూ పాల్వంచ ప్రజలకు అవసరమైనటువంటి పనులు చేసినటువంటి ప్రజా జ్యోతి కి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పత్రికల్లో రాజకీయ పార్టీల గురించి కాకుండా ఇలా ప్రజలకు అవసరమైనటువంటి కథనాలు, ప్రజల ఇబ్బందులను గురించి రాయడం వల్ల ప్రజల అవసరాలు, ఇబ్బందులను తొలగించిన వారవుతారని, పత్రికకు సమాజంలో ఒక గౌరవప్రదమైన విలువలతో కూడిన అభిప్రాయం ఉంటుందని వారు అన్నారు. ప్రతి అక్షరం ప్రజల కోసం, ప్రతి కథనం ప్రజల బాగు కోసం అదే ప్రజాజ్యోతి పత్రిక అనేలా ఉండాలని వారు కోరుతున్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత సాధించిన బదిరుల పాఠశాల

మల్కాజిగిరి, మే 2,(ప్రజా జ్యోతి): నేరెడ్ మెట్ రామకృష్ణ పురం లో ఉన్నా హెలెన్ కెల్ల ర్ పాఠశాల లో ఈ సంవత్సరం



మార్చి లో జరిగిన పదవ తరగతి బోర్డ్ పరీక్షల పలితాలలో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం చాలా సంతోషంగా ఉన్నదని ఆ విద్యా సంస్థల చైర్మన్ లయన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ తెలిపినారు . బదిరు లకు విద్యను బోధించి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత అయ్యేటట్లు కృషి చేసినా పాటశాల సిబ్బందిని మరియు విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

# ఐసిడిఎస్ ప్రైవేటీకరణ ఆపాలి

## అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి
## అంగన్వాడీలు మే 20 నా దేశ వ్యాప్త సమ్మె

పాల్వంచ(రూరల్ ), మే 02,ప్రజా జ్యోతి : 29 కార్మిక చట్టాల అమలుకై మే 20న జరిగే వ్యాప్త సమ్మెలో అంగన్వాడీలు అందరు పాల్గొంటున్నారని. తెలంగాణ అంగన్వాడి టీచర్ %డ% హెల్పర్స్ యూనియన్



సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ జిల్లా అధికారులకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా అంగన్వాడీ జిల్లా కార్యదర్శి జి. పద్మ మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రారంభమై 50 సంవత్సరాలు గడుస్తున్న ఐసీడీఎస్ ను సంస్థగతం చేయాలని సుప్రీంకోర్టు కాగు నివేదిక యూనిసెఫ్ తదితర జాతీయ అంతర్జాతీయ సంస్థలతో పాటు 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ కూడా నిర్ణయం చేసింది ఐన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కోర్టు తీర్పులను కూడా లెక్క చేయడం లేదని అన్నారు. పైగా ఈ పథకాన్ని మొత్తం వదిలించుకునే ప్రయత్నం చేస్తుందని ప్రైవేటీకరణలో భాగంగా ఐసిడిఎస్ నిర్వీర్యం చేస్తూ ఎన్ఇపి చట్టాన్ని తెచ్చి పీఎం శ్రీ మొబైల్స్ సెంటర్స్ తదితర విధానాలను ముందుకు తెచ్చి ఐసిడిఎస్ నిర్వీర్యంచేస్తుందని అన్నారు. ఐసీడీఎస్ కు గత ప్రభుత్వం 90% నిధులు ఇస్తే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి నిధులు తగ్గించిందని నిధులు కేవలం 60 శాతం మాత్రమే రాష్ట్రాలకు చెల్లిస్తుందని ఐసిడిఎస్ అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ పెంచడం లేదని ఈ చర్యలు ఐసిడిఎస్ నిర్వీర్యం చేయడం కాద అని ప్రశ్నించారు. దేశంలో ఆకలితో పేదరికం నిరుద్యోగం ఆర్థిక అసమానతలు వేతనాలు లేకపోవడం రక్తహీనత పోషకాహార లోపం తీవ్రమవుతున్న దశలో ఐసిడిఎస్ సేవలు మరింత నిధులు పెంచాల్సినటువంటి అవసరం ఉందని అన్నారు . ఇప్పటికైనా అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఐసిడిఎస్ కు నిధులు పెంచాలని పర్మినెంట్ చేయాలని కనీస వేతన 26,000 ఇవ్వాలని ఈఎస్ఐపీఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడీలకు ఎటువంటి సౌకర్యాలు లేకుండా చేయడానికి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని, పరాయోడి పాలనలో బ్రిటిష్ వారి కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని అన్నారు. ఈ డిమాండ్ల పరిష్కారం కోసం మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ అప్గ్రేడ్ అయిన టీచర్స్ అందరూ సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దొడ్డ రవి కుమార్, అబ్దుల్ నబీ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కె సత్య, అంగన్వాడి జిల్లా ఉపాధ్యక్షులు కళావతి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# కేరళలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

- డీప్ వాటర్ సీపోర్టును ప్రారంభించిన ప్రధాని
- మోడీకి స్వాగతం పలికిన కాంగ్రెస్ నేత శశిథరూర్
- థరూర్‌ను చూసి కొందరికి నిద్ర పట్టదన్న మోడీ

తిరువనంతపురం,మే2(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ నేత శశిథరూర్ కేరళలో ప్రధాని మోడీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిపై మోడీ సెటైర్లు వేసారు. ఇది చూసి కొందరికి నిద్రపట్టదని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం కేరళలో పర్యటించారు. తిరువనంతపురం సమీపంలో రూ.8,900 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన విఝింజమ్ ఇంటర్నేషనల్ డీప్‌వాటర్ మల్టీపర్పస్ సీపోర్టును ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత




శశిథరూర్ హాజరయ్యారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ ఫొటో చూసి కొందరికి నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు. ఈ రోజు శశిథరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ ప్రోగ్రామ్ కొందమందికి నిద్ర లేని రాత్రిని మిగులుస్తుంది. ఈ సందేశం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయిందని మోదీ చమత్కరించారు. కాగా.. గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధానిని థరూర్ వ్యక్తిగతంగా వెళ్లి స్వాగతించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. దిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల ఆలస్యం ఉన్నప్పటికీ.. సమయానికి తిరువనంతపురం చేరుకోగలిగా. నా నియోజకవర్గానికి వచ్చిన మోదీని సాదరంగా స్వాగతించానని థరూర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ అధినాయకత్వంతో శశిథరూర్ బంధం బీటలు వారుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా థరూర్ తన సొంత పార్టీపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ మధ్య ఓ కేంద్ర మంత్రితో ఆయన సెల్ఫీ దిగడంతో థరూర్ పార్టీ మారనున్నట్లు ప్రచారం మొదలైంది. ఇక, భారత విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ పరిణామాల వేళ ఆయన మోదీతో వేదిక పంచుకోవడం చర్చనీయాంశమైంది.

తిరువనంతపురం నుంచి నాలుగు సార్లు ఎంపీగా గెలిచిన శశి థరూర్ గురించి ప్రధాని నేరుగా ప్రస్తావించడం అరుదైన విషయమని చెప్పవచ్చు. అంతేకాదు ఇప్పుడు శశి థరూర్ బీజేపీలో చేరారా అనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు కేరళలోని కాంగ్రెస్ పార్టీలో థరూర్ స్థానం గురించి జరుగుతున్న చర్చల నేపథ్యంలో వచ్చాయి. ఇదే సమయంలో థరూర్ తన వ్యక్తిగత ఇమేజ్‌ను పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి వేరుగా ప్రొజెక్ట్ చేస్తున్నారనే అభిప్రాయం బలంగా వినపడుతోంది.

# విపత్తు నష్ట నివారణకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేయాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలి
## విపత్తు నిర్వహణపై పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: విపత్తుతో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్



తో కలిసి, విపత్తు నిర్వహణపై రెవెన్యూ, ఇర్రిగేషన్, పంచాయతీ రాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు హెడ్ క్వార్టర్స్ లో ఉంటూ, సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల,మునిసిపాలిటీ స్థాయిలో వారి, వారి పరిధిలో ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉన్న వారిని ముందురోజు సురక్షిత ప్రాంతానికి చేర్చాలని, ఇందుకు ప్రతి గ్రామంలో ఒక భవనాన్ని గుర్తించి సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి మురికికాల్వను ప్రారంభం నుండి తుది వరకు పరిశీలించి, పడ్డ వర్షం బయటకు వెళుందా చూడాలని, ప్రతి మురికికాల్వకు డిసిల్టింగ్ చేసి, ఎక్కడా నీరు ఆగకుండా వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను ఆపద మిత్ర క్రింద ఎంపిక చేసి 10 రోజుల క్లాస్ రూమ్ శిక్షణ, క్షేత్ర శిక్షణ ఇచ్చి, వైద్య పరీక్షలు చేపట్టి వారికి ఫిట్ నెస్ పరీక్షలు చేసి, జీవిత భీమ చేయించినట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండిఅధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేసి సమాచారం అందిపుచ్చుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామం/వార్డు లో పోర్టబుల్ మైక్ సెట్ సిద్ధం చేసుకోవాలని, విపత్తు సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడానికి వినియోగించేలా ఉంచాలని అన్నారు. ఇది వరకే మైక్ సెట్ ఉన్నచోట, వాటి పనితీరు చూసి, బ్యాటరీ, ప్రత్యామ్నాయ పవర్ సప్లయ్ కి చర్యలు చేపట్టి, ఉపయోగానికి సిద్ధం చేయాలన్నారు. పారిశుధ్య వాహనాల లో సైతం రికార్డు సమాచారం ప్రచారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామం/వార్డ్ వారీగా ప్రభావిత ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలింపుకు పునరావాస కేంద్రాల గుర్తింపు చేసి, కావాల్సిన దుప్పట్లు, తదితర సామాగ్రి సిద్ధం చేయాలన్నారు. ప్రతివారం ఆయా సామాగ్రి పరిస్థితిని తనిఖీ చేయాలని, పాడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యమైన డాక్యుమెంట్లు, విలువైన సామాగ్రిని 15 జూన్ నుండే ప్యాకింగ్ చేసుకొని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే తరలింపుకు సిద్ధంగా ఉంచుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదకర మేజర్ రోడ్లను ముందస్తుగా ఆర్టీసీ బస్సులతో బ్లాక్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పర్యాటకులను ప్రమాదకర ప్రదేశాల్లో



ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామం, మండల వారీగా అనుభవజ్ఞులైన ఫిషర్ మెన్, గజ ఈతగాళ్ల జాబితా ఇవ్వాలని, వీరికి గల పడవలు, తెప్పల వివరాలు పొందుపర్చాలని కలెక్టర్ అన్నారు. విపత్తులను ఎదుర్కోవడానికి జూన్ 15 నుండి సెప్టెంబర్ 15 వరకు వీరిని తహశీల్దార్ల ఆధీనంలో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ దళాలను కలెక్టరేట్ వద్ద సిద్ధంగా ఉంచాలన్నారు. టూరిజం, ఫిషర్ మెన్ ల వద్ద గల పడవలకు తనిఖీలు చేసి, ఇంధనంతో అన్ని రకాలుగా సిద్ధపర్చాలనీ అన్నారు. విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంతాల్లో ఉన్న మేజర్ టవర్ లకు ఏమైనా ఇబ్బందులు కలిగే సూచనలు ఉన్నచోట ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రాల్లో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని, ఇందుకై సమర్థ సూపరింటెండెంట్ ని బాధ్యునిగా చేసి, కావాల్సిన అధికారులను నియమించాలన్నారు. మండల కేంద్రాల్లో ల్యాండ్ లైన్ ఫోన్లను క్రియాశీలం చేసి, కంట్రోల్ రూం ల ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, గత అనుభవం దృష్ట్యా ఏం జరిగింది, ఏం చేసాం, ఏం చేయాలనే ఆలోచన చేయాలన్నారు. ప్రతి శాఖ నుండి విపత్తు నిర్వహణకు ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. స్థానిక అధికారులు, నాయకులకు అవగాహన కల్పించి, అత్యవసర సమయాల్లో ప్రజలకు చేసే సేవల్లో అంతరాయం కలగకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ శాఖ నుండి విపత్తు ఎదుర్కోవడానికి టీములను సిద్ధం చేసి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. పోయిన సంవత్సరం ఊహించకుండా వరదలు వచ్చాయని, ఈసారి ముందస్తుగా పటిష్ట కార్యాచరణతో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పోలీసు కమీషనర్ అన్నారు. సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, డిఆర్ఎఫ్ టీములను డివిజన్ల వారిగా విభజించి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. నాలా/డ్రెయిన్ల క్లియర్ కు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గత వరదల నుండి ఎంతో నేర్చుకున్నట్లు, నష్టం జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ, ప్రభుత్వ భవనాలను గుర్తించి, ప్రత్యామ్నాయ భవనాల్లోకి ముందస్తుగా మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో కంప్యూటర్లు, విలువైన సామాగ్రి, రికార్డు పాడవకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విలువైన అసెట్స్ ను గుర్తించి అవగాహన కల్పించి, వాహనాలకు లాగా భీమా చేయించడానికి చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట ఇన్సూరెన్స్ శిబిరాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నీటి వనరుల తనిఖీలు చేపట్టి, వాటి కాల్వలు, కట్టల పటిష్టతను చూడాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు

## ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు
## ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు 28 మండలాల్లో భూభారతి
## నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు
## జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కరీంనగర్ బ్యూరో, మే 02, (ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం



చేయాలని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం నాడు చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి లతో మంత్రిగారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్-1, లిస్ట్-2 , లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు.

### 5 నుంచి 20వ తేదీవరకు.

గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని , పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు, 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు.

### నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అన్ని మండలాల్లో భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. 10 వేల 568 ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులకు సంబంధించి విచారణ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పాదరదర్శకంగా ఎంపిక చేస్తున్నామని, పేదలలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. ఈ నెల 4న జరిగే నీట్ పరీక్షల కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మొత్తం 7 పరీక్ష కేంద్రాల్లో 2975 మంది నీట్ పరీక్ష రాస్తున్నట్లు వివరించారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తో పాటు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ అదుపులో గొర్రెల స్కామ్ నిదింతుడు

మొదటిపేజీ తరువాయి..

అదుపులోకి తీసుకున్నారు. గతంలో మొయినుద్దీన్‌పై పోలీసులు ఎల్‌వోసీ జారీ చేశారు. మొయినుద్దీన్ కొడుకు ఈక్రముద్దీన్ ఇద్దరి పాస్ పోర్టును అధికారులు సస్పెండ్ చేశారు. ఈ క్రమంలోనే మొయినుద్దీన్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

## ఎసిబి కస్టడీకి మాజీ ఈఎన్‌సి హరిరామ్

మొదటిపేజీ తరువాయి..

ప్రాజెక్టు నిర్మాణంలో హరి రామ్ కీలకంగా వ్యవహరించారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విధుల నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ చీఫ్ ఈఎన్‌సీ హరి రామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిసిన అనంతరం ఆయనను పోలీసులు జడ్జి ముందు ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. దీంతో ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించారు. సుమారు రూ. 200 కోట్లకుపైగా అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లు- ఏసీబీ అధికారులు గుర్తించారు. హరి రామ్ ఇంటితోపాటు- ఏకకాలంలో బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏక కాలంలో 14 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు. గజ్వేల్‌లో భారీగా అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. మార్కుర్‌లో 28 ఎకరాల భూమి, కొండాపూర్ షేక్‌పేట్, శ్రీనగర్, మాదాపూర్ ప్రాంతాల్లో ఖరీదైన ప్లాట్లను ఏసీబీ అధికారులు గుర్తించారు. పటాన్ చెరువులో 20 గుంటల భూమి, అరెకరాల మామిడి తోట, ఫామ్ హౌస్‌ను గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సీ భూక్యా హరిరామ్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టు అయిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల మార్పు వ్యవహారంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని, ఇందులో హరిరామ్ కీలకపాత్ర పోషించారనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. మరోపక్క, కాళేశ్వరం ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ నివేదిక ఇటీవల వెలువడింది. ఈ నేపథ్యంలో హరిరామ్ ఇల్లు, జలసౌధ కార్యాలయం, హరిరామ్ బంధువులు, స్నేహితులకు సంబంధించిన ఇళ్లు సహా 14 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ సోదాల్లో ఏసీబీ అధికారులు కళ్లుచెదిరే ఆస్తులను గుర్తించారు. ఏసీబీ ప్రకటన ప్రకారం.. హరిరామ్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న మర్కూక్ మండలంలోనే 28 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అలాగే, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వాణిజ్య స్థలం ఉంది. అంతేకాక, హైదరాబాద్‌లోని షేక్‌పేట్, కొండాపూర్‌లో విల్లాలు, మాదాపూర్, శ్రీనగర్‌కాలనీ, నార్సింగ్‌లో ప్లాట్లు- ఉన్నాయి. పటాన్‌చెరులో 20 గుంటల భూమి, శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్ ఇళ్లు కూడా ఉన్నాయి.

# పాలమూరుకు ద్రోహం చేస్తున్న రేవంత్

మొదటిపేజీ తరువాయి..

వేయకపోవడం మాతృద్రోహం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఏడాదిన్నర కాలంగా తట్టెడు మన్ను కూడా ఎత్తని ప్రభుత్వం ప్రాజెక్టుపై ప్రాధాన్యం లేకుండా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్యాకేజీ 3లో కేవలం 8 కిలోమీటర్ల కాలువ మాత్రమే మిగిలి ఉండగా, దానికి సంబంధించిన కాంట్రాక్ట్‌ను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీ-డీపీ నేతకు అప్పగించడం అనుమానాస్పదమని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఆ కాంట్రాక్టును ప్రారంభించకపోవడానికి అక్కడి రాజకీయ నాయకుల ఒత్తిడి ఉందేమో అనిపిస్తోందని అన్నారు. ప్రాజెక్టు కోసం 27,000 ఎకరాల భూసేకరణ జరగగా, కేవలం 100 ఎకరాలు మాత్రమే మిగిలివున్నాయని తెలిపారు. ప్రజలకు పాలమూరు ప్రయోజనాలు త్వరగా అందకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ పనులను నిర్లక్ష్యం చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిని సమీక్షించేందుకు నిపుణుల కమిటీ-ని ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. డిండి పనులను హడావిడిగా ప్రారంభించడం అనవసరం. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టును నీటి పారుదల శాఖ మంత్రి ఎందుకు సమీక్షించడం లేదని నిలదీశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టాల్సిన సమయంలో, జూరాల నుంచి కొడంగల్ ఎత్తిపోతల చేపట్టడం అనేది కక్షసాధింపు చర్య అని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం జూరాలలో నీరు వదులుకోవడం వల్ల ప్రాజెక్టు డిజైన్ ప్రమాదంలో పడుతుందని, అల్మట్టిలో నీళ్లు నిలుపుకునే అవకాశం తక్కువ అని




అన్నారు. ప్రాజెక్టుపై ఇప్పటివరకు రూ.32 వేల కోట్ల వ్యయం జరిగిందని, 90 శాతం పనులు పూర్తయ్యాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా అంగీకరించారని గుర్తు చేశారు. జరిగిన పనులకు అభినందనలు చెప్పే ముందు, మిగిలిన వాటిని పూర్తిచేసి ప్రజలకు ఫలితాలు అందించాలంటూ డిమాండ్ చేశారు. సాగునీళ్లు ఇవ్వడం లేదు, పంటలు కొనడం లేదు. రైతులకు బోనస్ ఇవ్వలేదు. రుణమాఫీ సగం కూడా కాలేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రూ.లక్షా 70 వేల కోట్ల అప్పులు చేసిన ఈ ప్రభుత్వం ఇప్పుడు అప్పుల గురించి మాట్లాడడం ఆక్షేపణీయమైనదని నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మూసీ ప్రాజెక్టు, హైడ్రా వంటి మంచి అవకాశాలను ధ్వంసం చేశారు. అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు అని ఆయన విమర్శలు గుప్పించారు.

# మోసం కేసులో అఘోరి శ్రీనివాస్‌కు 14రోజుల రిమాండ్

షాద్‌నగర్,మే2(ప్రజాజ్యోతి): సినీ నిర్మాత వద్ద డబ్బులు తీసుకొని మోసగించారనే ఫిర్యాదుపై అఘోరీ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసిన మోకిల పోలీసులు శుక్రవారం కేసు విచారణలో భాగంగా మరోమారు షాద్‌నగర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రవి ముందు ప్రవేశపెట్టారు. చేవేళ్ల కోర్టులో ప్రవేశపెట్టవెల్సి ఉండగా అక్కడి కోర్టు ఇంచార్జ్ న్యాయమూర్తిగా ఉన్న రవి.. షాద్‌నగర్ న్యాయమూర్తిగా బాధ్యతలు తీసుకోవడంతో మోకిల పోలీసులు షాద్‌నగర్ కోర్టులోని న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు. పోలీసులు నమోదు చేసిన కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి రవి అఘోరీ శ్రీనివాస్‌కు మరో 14 రోజుల పాటు- రిమాండ్ విధించారు. దీంతో మోకిల పోలీసులు అఘోరిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. అఘోరీతో మీడియా ప్రతినిధులు మాట్లాడేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967